# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
31 మార్చి 2026


# ఇండ్ల గణన పక్కాగా నిర్వహించాలి

**గద్వాల ప్రతినిధి మార్చి 30 (నినాదం)**

జనాభా గణన 2027లో భాగంగా మొదట ఈ ఏడాది ఇండ్ల గణనను పక్కాగా చేపట్టాలని డీసీఓ ( డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్) భారతీ హోళికేరి స్పష్టం చేశారు. జనగణనకు సంబంధించిన ప్రాథమిక కార్యకలాపాలపై సోమవారం హైదరాబాద్ నుంచి ఆమె సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడారు. హౌస్ లిస్టింగ్ బ్లాక్స్ రూపకల్పన, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్ల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశాలు జారీ చేశారు. జనగణన విజయవంతంగా నిర్వహించాలంటే ప్రాథమిక స్థాయిలో చేపట్టే పనులు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా హౌస్ లిస్టింగ్ బ్లాక్స్ విషయంలో సరైన రూపకల్పన, ఫీల్డ్ వెరిఫికేషన్, సిబ్బందికి సమానమైన వర్క్‌లోడ్ పంపిణీ జరగకపోతే క్షేత్ర స్థాయిలో సమస్యలు తలెత్తే అవకాశముందని






హెచ్చరించారు. రక్షణ సంస్థలు, సున్నిత ప్రాంతాలు, జాతీయ ఆస్తులకు చెందిన ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వీటిని సాధారణ జనగణన ప్రాంతాలుగా పరిగణించకూడదని స్పష్టం చేశారు. హెచ్‌ఎల్‌బీ అనేది జనగణనలో ఒక యూనిట్‌గా పనిచేస్తుందని వివరించారు. ప్రతి హెచ్‌ఎల్‌బీకి సుమారు 750–800 జనాభా ఉండేలా చూడాలన్నారు. 2011 తర్వాత భారీ మార్పులు జరిగిన నేపథ్యంలో కొత్త లేఅవుట్లు, అపార్ట్‌మెంట్లు, జనాభా పెరుగుదల ఇవన్నీ పరిగణలోకి తీసుకుని క్షేత్ర స్థాయిలో పరిశీలన తప్పనిసరి అని తెలిపారు. ఎన్యుమరేటర్లలో ఒకరికి తక్కువ పని, మరొకరికి ఎక్కువ పని ఉండకుండా సమానంగా బాధ్యతలు కేటాయించాలని సూచించారు. చార్జ్ అధికారులు, సూపర్వైజర్లు సమన్వయంతో పని చేయాలన్నారు. జనగణన అనేది ఒక జాతీయ ప్రాధాన్యత కలిగిన కార్యక్రమం అని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. గద్వాల ఐడిఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత శాఖల అధికారులతో కలిసి వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ, రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో సెన్సెస్ పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, సిపిఓ పాపయ్య, డిపిఓ శ్రీకాంత్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పదవి విరమణ అనంతరం
# జీవితం సజావుగా సాగాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సుల్తానాబాద్, మార్చి 30 (నినాదం):**

పూసాల ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ మిర్యా ల సుజా త పదవి విరమణ అనంత రం జీవితం సజావుగా సాగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆ కాంక్షించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహ ర్ష సుల్తానాబాద్ మండలం పూసాల మండల పరి షత్ ప్రాథమిక పాఠశాలలో పదవీ విరమణ పొందిన హెడ్ మాస్టర్కు సిబ్బందిఏర్పాటు చేసిన సన్మా న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ, పూసాల ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ మిర్యాల సుజాత తన విధులను స మర్థవంతంగా నిర్వహిస్తూ,ఎదురయ్యే సమస్యల ను చిరున వ్వుతో ఎదుర్కొన్నారని తద్వారా మం చి ఫలితాలను రాబట్టగలిగారని అన్నారు. పదవి విరమణ పొందిన తరువాత మంచి ఆరోగ్యంతో జీవితంలో ఏర్పర్చుకున్న లక్ష్యాలను సాధించాలని, ప్రశాంతమైన జీవితం గడపాలని, సుఖ సంతో షాలతో ఉండాలని కలెక్టర్ కోరుకున్నారు.అనం తరం పదవి విరమణపొందుతున్న పూసాల ప్రా థమిక పాఠశాల హెడ్ మాస్టర్ మిర్యాల సుజాత ను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ కా ర్యక్రమంలో కౌన్సిలర్లు సిద్ధ తిరుపతి, వేగోళం ప ద్మ అబ్బయ్యగౌడ్, పదవీ విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




# గ్రామసభల నిర్వహణకు సమగ్ర ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2న అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించేందుకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పురోగతిని ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. గ్రామసభల్లో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. గ్రామ సభలు నిర్వహణకు ముందస్తుగానే షెడ్యూల్ తయారు చేసి పంచాయతి కార్యదర్శులకు సమాచారం





ఇవ్వాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన ప్రాంతంలో గ్రామసభలు నిర్వహణతో పాటు గ్రామంలో ప్రభుత్వం ద్వారా లబ్ది పొందిన లబ్ధిదారుల జాబితా చదివి వినిపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి , ఆర్డిఓ హరికృష్ణ, పంచాయతీ అధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



## విశ్రాంత ఉద్యోగులు
# సమాజసేవలో భాగం కావాలి

**గద్వాల బ్యూరో మార్చి 30 నినాదం)**

ప్రభుత్వ ఉద్యోగుల జీవితంలో బదిలీలు, ఉద్యోగ విరమణలు సర్వ సాధారణమని విశ్రాంత ఉద్యోగులు తమ శేష జీవితంలో కొంత సమయాన్ని సమాజ సేవకు కేటాయించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. జిల్లా యువజన క్రీడల అధికారిగా పనిచేసి పదవి విరమణ పొందుతున్న డివైఎస్ఓ కృష్ణయ్య ను సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణయ్య తన ఉద్యోగ జీవితాన్ని విజయవంతంగా పూర్తి చేశారని, భవిష్యత్తులో జిల్లా అధికార యంత్రాంగానికి ఆయన సేవలు అవసరమైతే వినియోగించుకుంటామన్నారు. కృష్ణయ్య శేష జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని, ఆరోగ్యంగా జీవించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం కృష్ణయ్యను జిల్లా కలెక్టర్ తో పాటు పలువురు అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏకైక యాదవ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**మాజీ జెడ్పిటిసి మల్లి బాబు**

**ఖమ్మం, మార్చి 30(నినాదం ):**

ఏప్రిల్ 5 వ తారీఖున ఖమ్మం బైపాస్ రోడ్డు రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఇటీవలజరిగిన ఖమ్మం జిల్లా స్థానిక సంస్థ ల ఎన్నికల లో గెలిచిన యాదవ కురుమ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, మున్సిపాలిటీ లలో గెలిచిన కౌన్సిలర్లు మరియు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక లో ఎమ్మెల్యే గా గెలిచిననవీన్ యాదవ్ కు జరిగే సన్మాన కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు కూసుమంచి లో సర్పంచుల, ఉప సర్పంచుల, జలగం నగర్ లో కౌన్సిలర్ల సమక్షంలో సన్మాన కార్యక్రమ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా




మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో 18 శాతం ఉన్న యాదవ కురుమ జనాభాకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడం లేదని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు మంత్రి పదవి ఇవ్వాలని, యాదవ కురుమల కు రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం గొర్రెల పెంపకం దారుల సంఘాలను నిర్లక్ష్యం చేసి అవినీతికి పాల్పడిందని, ఆ ప్రభుత్వాన్ని ధిక్కరించి కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా న్యాయం జరుగుతుందని మద్దతు పలకడం జరిగిందని కానీ ఇప్పటివరకుగొర్రెల సంఘాలకు యాదవ కురుమలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ విధమైన న్యాయం జరగలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి, సత్వరమే చర్యలు తీసుకుని ప్రత్యేక నిధులు విడుదల చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ్ సంగం నాయకులు పాల్గొన్నారు

# పోలీస్ ప్రజావాణికి 17 ఫిర్యాదులు

**పోలీస్ కమిషనర్ సాయిచైతన్య వెల్లడి**




**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 30 (నినాదం):**

నిజామాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ ప్రజావాణి కార్యక్రమానికి 17 ఫిర్యాదులు అందినట్లు సీపీ సాయిచైతన్య వెల్లడించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్ఐ, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ సాయి చైతన్య తెలిపారు. ప్రజా సమస్యల పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.



## ప్రజావాణి దరఖాస్తులను
# వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

ప్రజావాణిలో సమస్య పరిష్కారానికి ప్రజలు అందచేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి మొత్తం 70 దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు 3ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అందిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పరిష్కార స్వభావం దరఖాస్తు దారునికి తెలియచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వస్తున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రాధాన్యతతో స్పందించాలని ఆయన సూచించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి పర్యవేక్షణ లోపం ఉన్నా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి , ఆర్డీఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని మృతి పట్ల జాగృతి మహిళా సంఘాల ఆందోళనలు

**సంఘీభావం తెలిపిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు**





**ఆర్మూర్, మార్చి 30 ( నినాదం) :**

బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలంలోని పోచంపాడు గ్రామ శివారులో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఎనిమిదవ తరగతి విద్యార్థి సాయి లిఖిత అనే నిరుపేద కుటుంబానికి చెందిన దళిత వర్గానికి చెందిన వంద రోజులు పూర్తయితున్న నేపథ్యంలో, పోచంపాడు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ముందు జాగృతి మహిళా సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులతో మహిళలు బైఠాయించి ధర్నా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయి లికిత మృతి చెంది వంద రోజులు గడుస్తున్న ఇప్పటివరకు పాఠశాలకు కు ప్రిన్సిపాల్ పై గాని, క్లాస్ టీచర్ పై గానీ, విద్యార్థిని మృతి నిర్లక్ష్యానికి కారణమైన ఉపాధ్యాయ బృందంపై గాని, విద్యార్థిని మృతి మోర్తాడ్ ఎస్ఐకి ఫిర్యాదు బాధిత కుటుంబ సభ్యులు అందించినప్పటికీ, రెండు నెలలకు పైగా కేసు నమోదు చేయకపోవడం ఎస్సై, ఉపాధ్యాయులతో కలిసి కుమ్మక్కై విద్యార్థిని మృతి పట్ల మెండోరా ఎస్సై, ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం జాగృతి మహిళా సంఘాల నాయకులు, మహిళా సంఘాల సభ్యులు అధికారులపై, పాఠశాల ఉపాధ్యాయ బృందంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థిని మృతి చెందిన కుటుంబ సభ్యులు అమాయకులు కావడం ఇది గ్రహించిన ఉద్యోగులు అధికారులు ఒకటై విద్యార్థిని మృతి అధికారుల నుండి స్పందనలేదని జాగృతి మహిళా సంఘం సభ్యులు ఆరోపించారు. విద్యార్థిని మృతి పట్ల మెండోరా ఎస్సై, కేసు నమోదు చేయడం లేదని, జిల్లా సి.పి.కి మెండోరా ఎస్సై వ్యవహరిస్తున్న తీరుపై, ఫిర్యాదు చేయడంతో, జిల్లా బాధిత కుటుంబాల సభ్యుల మొర విని స్పందించి విద్యార్థిని మృతి పట్ల కేసు నమోదు చేయాలని, విద్యార్థి మృతికి న్యాయం చేయాలని జిల్లా సిపి మెండోరా ఎస్సై కి ఆదేశాలు జారీ చేయడంతో, మెండోరా ఎస్సై నామ మాత్రంగా కేసు నమోదు చేసినప్పటికీ, ఎవరిపై లేకపోవడం పట్ల, ఎస్సై, సంబంధిత పాఠశాలకు చెందిన ఉన్నత అధికారులు, కుమ్మక్కై అట్టడుగు నిరుపేద కుటుంబానికి, దళిత వర్గానికి చెందిన విద్యార్థిని కుటుంబం కావడంతో కేసును ఎస్సై తప్పు దోవ పట్టిస్తుందని, ఎస్సైని వెంటనే సస్పెండ్ చేసి, జిల్లా ఉన్నత అధికారులు, సంబంధిత విద్యాశాఖ అధికారులు, పోలీస్, రెవెన్యూ అధికారులు, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని పోచంపాడు తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలలో మృతి చెందిన సాయి లికిత విద్యార్థినికి న్యాయం చేయాలని జాగృతి మహిళా సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. పోలీస్, రెవెన్యూ, విద్యాశాఖ మండల స్థాయి అధికారుల నుండి, సబ్ డివిజన్ స్థాయి అధికారులు సైతం విద్యార్థిని మృతి పట్ల పూర్తిస్థాయి విచారణ చేపట్టకపోవడం, పట్ల జాగృతి మహిళా సంఘం సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయి లికిత మృతి చెందిన విద్యార్థినికి న్యాయం జరిగే వరకూ ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఆందోళనలు చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న బాల్కొండ ఎస్సై శైలేందర్ రెడ్డి మహిళా కానిస్టేబుల్ లతో, కానిస్టేబుల్ లతో గురుకుల పాఠశాలలోకి జాగృతి మహిళా సంఘాల ఉద్యమకారులు గురుకుల పాఠశాలలోకి చొరబడకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆందోళన చేస్తున్నప్పటికీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గాని, విద్యార్థిని సరైన ఎఫ్ఐఆర్ నమోదు చేయని మెండోరా ఎస్సై,వచ్చేవరకు ఆందోళన విరమించేది లేదని కారా కండిగ తేల్చి చెప్పారు. పోలీసులు సైతం జాగృతి మహిళా సంఘం సభ్యులను సంక్షేమ పాఠశాలలోకి వెళ్లకుండా కట్టుదిట్టం చేయడంతో, పాఠశాల ప్రిన్సిపాల్ కు, పోలీసులు కొమ్ముకాస్తున్నారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోచపాడు నుండి మెండోరా పోలీస్ స్టేషన్కు సైతం జాగృతి మహిళా సంఘాల సభ్యులు తరలి వెళ్లి, అక్కడ ఆందోళనలకు సిద్ధమయ్యారు. బాల్కొండ ఎస్సై, స్టేషన్ ముందు ఆందోళన చేస్తే లా అండ్ ప్రాబ్లం ఏర్పడుతుందని, మెండోరా ఎస్సై,న్యాయం చేయకపోతే ఆర్మూర్ డివిజన్ పోలీస్ ఏసీపీకి ఫిర్యాదు చేయాలని మెండోరా ఎస్సైగా ఒకరోజు ఇన్చార్జిగా వ్యవహరించిన బాల్కొండ ఎస్సై, మెండోరా ఎస్సై, జిల్లా సిపి సమావేశానికి వెళ్లిందని, విద్యార్థిని మృతి పట్ల న్యాయం జరగకపోతే, సబ్ డివిజన్ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని బాల్కొండ ఎస్సై శైలేందర్ రెడ్డి తెలంగాణ జాగృతి మహిళా సంఘాల సభ్యులకు, నాయకులకు, ధర్మసమాజ్ పార్టీ నాయకులు ఉమేష్కు బాల్కొండ ఎస్సై, శైలేందర్ సముదాయించి ఆందోళనను విరమింపజేశారు. ఏది ఏమైనా ఇప్పటికైనా విద్యార్థిని మృతి పట్ల జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ కమిషనర్, జిల్లా మృతి చెందిన విద్యార్థిని సాయి లిఖితకు కారణమైన, ఉద్యోగులపై గాని, నిర్లక్ష్యం వహించిన అధికారులపై గాని, పూర్తిస్థాయి విచారణ చేయించి, కఠిన చర్యలు చేపట్టాలని, ఇప్పటివరకు కేసు నమోదు చేసినప్పటికి అందులో ఎవరిపై కేసు నమోదు చేశారో అలాంటి వివరాలు లేకపోవడంతో, ఎస్సై పట్ల కూడా చర్యలు చేపట్టి, మృతి చెందిన విద్యార్థినికి న్యాయం చేయాలని, మళ్లీ ఇలాంటి సంఘటనలు తలెత్తకుండా చూడాలని, జాగృతి మహిళా సంఘం నాయకులు, సంఘ సభ్యులు, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు ఉమేష్ డిమాండ్ చేశారు.



## బాధితుల సమస్యల పట్ల
# ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు**

**గద్వాల ప్రతినిధి మార్చి 30 (నినాదం)**

సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీకి, జిల్లా నలుమూలల నుండి సుదూర ప్రాంతాల వారు నేరుగా ఫిర్యాదులను సమర్పించి వారి సమస్యలను విన్నవించుకున్నారు. సమస్యలను తెలియజేసిన వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి ఫిర్యాదుల పట్ల వారి సమస్యల పట్ల వెంటనే సిబ్బందిని కేటాయించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కి వచ్చిన పిర్యాదులలో పొలానికి సంబంధించి – 3, గొడవలకు సంబంధించి – 1, గర్ల్ మిస్సింగ్ సంబంధించి –1, అధిక వడ్డీలకు సంబంధించి – 1, ఇతర విషయాలకు సంబంధించి – 4, మొత్తం 10 ఫిర్యాదులు అందాయి అని తెలిపారు.ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ డి.ఎస్పీ. వై మొగిలయ్య, గద్వాల్ శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు టి. శ్రీను, ప్రదీప్, టాటాబాబు తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం, తెలంగాణ
31 మార్చి 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# మందుబాబులకు నిలయంగా హుస్నాబాద్ మినీస్టేడియం...!

## ఆకతాయిలా పనికి పగిలిపోయిన ఇండోర్ స్టేడియం కిటికీ అద్దాలు..

క్రీడలు ఆడే చోట మద్యం సీసాలు
కరువైన అధికారుల పర్యవేక్షణ
అస్తవ్యస్తంగా పడివున్న క్రికెట్ కిట్లు
మంత్రి ఇలాకలో
అధికారుల నిర్లక్ష్య ధోరణి
అధికారుల నిర్లక్ష్యం
క్రీడాకారులకు శాపం
మంత్రి ఆశయాలకు
తూట్లు పొడుస్తున్న అధికారులు
మినీ స్టేడియం నిర్వాహణపై
నినాదం ప్రత్యేక కథనం

**హుస్నాబాద్,మార్చి,30(నినాదం):** హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని మినీ స్టేడియం ప్రస్తుతం అగమ్యగోచరంగా తయారైంది. ఒకప్పుడు క్రీడాకారుల కేరింతలతో, ఉత్సాహభరితమైన పోటీలతో కళకళలాడాల్సిన ఈ ప్రాంగణం, నేడు అధికారుల నిర్లక్ష్యం వల్ల మందుబాబులకు అడ్డాగా మారిపోవడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్రీడలను ప్రోత్సహించాల్సిన చోట అసాంఘిక కార్యకలాపాలు పెరిగిపోతుండటం క్రీడాభిమానులను కలిచివేస్తోంది. ఈ స్టేడియానికి కనీసం గేటు కూడా ఏర్పాటు చేయకపోవడం అధికారుల ఉదాసీనతకు అద్దం పడుతోంది. దీనివల్ల ఎవరైనా, ఎప్పుడైనా లోపలికి ప్రవేశించే వెసులుబాటు కలగడంతో, రాత్రి వేళల్లో ఇది మందుబాబుల విచ్చలవిడి విందులకు వేదికవుతోంది. స్టేడియం ఆవరణలో ఎక్కడ చూసినా మద్యం సీసాలు, పగిలిన గాజు ముక్కలు దర్శనమిస్తున్నాయి. దీనివల్ల ఉదయాన్నే ప్రాక్టీస్ కోసం వచ్చే క్రీడాకారులు, వ్యాయామం చేసే సామాన్య ప్రజలు ఆ గాజు ముక్కలు తగిలి గాయాలపాలవుతున్నారు. మరోవైపు, లక్షలాది రూపాయల ప్రజా ధనంతో కొనుగోలు చేసిన క్రీడా సామాగ్రి నిరుపయోగంగా పడి ఉండటం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. లోపల ఉన్న క్రికెట్ కిట్లు కనీస పర్యవేక్షణ లేక చెదలు పట్టి పూర్తిగా పాడైపోతున్నాయి. ఇండోర్ స్టేడియం పరిస్థితి మరీ ఘోరంగా తయారైంది. కిటికీ అద్దాలు పగిలిపోయి ఉండటంతో వర్షం నీరు లోపలికి చేరి ఫ్లోరింగ్ దెబ్బతింటోంది. సరైన కిటికీలు లేకపోవడంతో లోపలికి దుమ్ము, ధూళి చేరి స్టేడియం




అంతా అధ్వాన్నంగా మారింది. సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం వల్లనే ఈ మినీ స్టేడియం వినాశనానికి చేరువలో ఉందని క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస సౌకర్యాలు లేని ఈ ప్రాంగణంలో క్రీడలు ఆడటం క్రీడాకారులకు తీవ్ర ఇబ్బందిగా మారుతోంది. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, స్టేడియానికి గేటు ఏర్పాటు చేయడంతో పాటు పగిలిన కిటికీలను బాగు చేయించి, హుస్నాబాద్ మినీ స్టేడియానికి పునర్వైభవం తీసుకురావాలని స్థానిక క్రీడాకారులు డిమాండ్ చేస్తున్నారు.

### మినీ స్టేడియంపై అధికారుల నిర్లక్ష్యం తగదు..: సిపిఐ గడిపే మల్లేష్



స్థానిక మినీ స్టేడియం అధికారుల నిర్లక్ష్యం కారణంగా మందుబాబులకు అడ్డాగా మారిందని సిపిఐ నాయకుడు గడిపే మల్లేష్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. క్రీడాకారులు సాధన చేసుకోవాల్సిన ఈ పవిత్ర ప్రాంగణం, సరైన పర్యవేక్షణ లేకపోవడంతో తాగుబోతులకు నిలయంగా మారడం అత్యంత విచారకరమని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి క్రీడాకారుల కోసం తెచ్చిన విలువైన క్రికెట్ కిట్లు, క్రీడా సామాగ్రి



వినియోగంలో లేక స్టోర్ రూమ్‌లకే పరిమితమై చెదలు పట్టిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల అటు మైదానం నిరుపయోగంగా మారడమే కాకుండా, ఇటు క్రీడా సామాగ్రి కూడా పాడైపోతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించా ల్సింది పోయి, ఉన్న వసతులను నాశనం చేయడం అన్యాయమని, తక్షణమే స్టేడియంను శుభ్రం చేయించి, పాడైపోయిన క్రీడా సామాగ్రిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో క్రీడాకారులను ఏకం చేసి సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గడిపే మల్లేష్ హెచ్చరించారు.

### మినీ స్టేడియం మందుబాబుల అడ్డా..
### అధికారుల పర్యవేక్షణ లోపంపై క్రీడాకారుడు రాంబాబు ఆవేదన



హుస్నాబాద్ మినీ స్టేడియం ప్రస్తుతం క్రీడాకారుల సాధనకు కాకుండా అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని క్రీడాకారుడు రాంబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల రాత్రి వేళల్లో మందుబాబులు స్టేడియాన్ని తమ అడ్డాగా



మార్చుకుంటున్నారని, ఉదయం వచ్చి చూస్తే మైదానమంతా మద్యం సీసాలు, పగిలిన గాజు ముక్కలతో దర్శనమిస్తోందని పేర్కొన్నారు. దీనివల్ల క్రీడాకారులు ప్రాక్టీస్ చేయాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందని, పగిలిన గాజు ముక్కల వల్ల తీవ్రంగా గాయపడుతున్నామని వాపోయారు. వెంటనే స్టేడియం ప్రధాన ద్వారం వద్ద గేటు ఏర్పాటు చేయడంతో పాటు, లోపల నిరంతరం నిఘా ఉంచేలా సీసీ కెమెరాలు అమర్చాలని ఆయన డిమాండ్ చేశారు. సౌకర్యాలు లేక కునారిల్లుతున్న మినీ స్టేడియంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపి, తగిన నిధులు కేటాయించి క్రీడాకారులకు ఇబ్బంది కలగకుండా మెరుగ్గా తీర్చిదిద్దాలని కోరారు. అధికారులు తక్షణమే స్పందించి క్రీడాకారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

---

## తొలి దేశ పాశ్చాత్య వైద్యురాలు

# ఆనందీబాయి జోషి

**ఆనందీబాయి జోషి జయంతి**

ఆనందీబాయి గోపాల్‌రావ్ జోషి మొదటి భారతీయ మహిళా వైద్యులలో ఒకరు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో మెడిసిన్ పట్టభద్రులు కావడంతో పాటు, స్నాతకోత్తర విద్య ( పోస్ట్ గ్రాడ్యుయేషన్) పూర్తి చేసిన భారతీయ సంతతికి చెందిన మొదటి మహిళ ఆమె. భారత దేశం నుండి అమెరికన్ గడ్డపై అడుగు పెట్టిన మొదటి మహిళ కూడా ఆమెనే అని భావిస్తారు. ఆనందీ గోపాల్ జోషి లేదా ఆనందీబాయి జోషి (మార్చి 31, 1865 – ఫిబ్రవరి 26, 1887) పూణే (మహారాష్ట్ర) లోని సనాతన సంపన్న బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. తల్లిదండ్రులు యమున అని పేరు పెట్టారు. 9 సంవత్సరాల వయసులో దాదాపు ఇరవై సంవత్సరాలు పెద్దయిన గోపాల్ రావు జోషిని వివాహం చేసుకున్నారు. వివాహం తరువాత, ఆమె భర్త ఆమెకు ఆనందీబాయి అని పేరు పెట్టారు. గోపాల్ రావు, కళ్యాణ్ లో తపాలా గుమాస్తాగా పనిచేసేవారు. తరువాత, ఆయన అలీభాగ్, చివరకు కలకత్తా బదిలీ అయ్యారు.

విద్య పట్ల ఆనందీబాయికి ఉన్న ఆసక్తి గమనించి, సంస్కృతం కంటే ఆంగ్ల భాష నేర్చుకోవడం ముఖ్యమని భావించారు. ఆంగ్లం నేర్చు కోవడానికి సహాయం చేశారు. 14 సంవత్సరాల వయస్సులో, ఆనందీబాయి ఒక బాలుడికి జన్మనిచ్చింది. అవసరమైన వైద్య సంరక్షణ అందుబాటులో లేక పోవడంతో బాలుడు పది రోజుల్లో చనిపోయాడు. ఈ సంఘటన ఆనందీబాయి జీవితంలో ఒక మలుపును తీసుకొచ్చింది. ఆమె వైద్యురాలు కావడానికి ప్రేరణనిచ్చింది.

గోపాల్ రావు సామాజిక భావాలు కలిగిన వ్యక్తి. విద్య నేర్చుకోవడానికి ఆ రోజుల్లో ఆనాటి బ్రాహ్మణుల కుటుంబాలలో మహిళలకు పరిమితులు ఉండేవి. విదేశాలకు బ్రాహ్మణులు వెళ్లడం నిషేధమైన కాలమది. అయినా ఆమె భర్త తన భార్య వైద్య శాస్త్రాన్ని అభ్యసించడానికి ప్రోత్సహించాడు. ఆమెకు అమెరికాలో విశ్వ విద్యాలయం ప్రవేశం కొరకు ప్రయత్నాలు సాగించారు. 1880 లో, అయన రాయల్ విల్డర్ (ఒక ప్రసిద్ధ అమెరికన్ మిషనరీ) కు వ్రాసిన లేఖలో ఆనందీబాయికి యునైటెడ్ స్టేట్స్‌లో వైద్య అధ్యయనం చేయడానికి గల ఆసక్తిని పేర్కొంటూ, తన కోసం అమెరికాలో సరైన ఉద్యోగానికై అభ్యర్థించారు. ఇద్దరు ఆలుమగలు క్రైస్తవ మతం స్వీకరిస్తే సహాయం చేయగలనని విల్డర్ ప్రతిపాదించాడు. అయితే ఈ ప్రతిపాదన జోషి దంపతులకు ఆమోదయోగ్యం కాలేదు. అయితే విల్డర్ ఈ ఉత్తరప్రత్యుత్తరాలను తన సొంత పత్రికైన ప్రిన్స్టన్ మిషనరీ రివ్యూలో ప్రచురించాడు. రొస్సెల్, న్యూజెర్సీకి చెందిన థియోడెసియా కార్పెంటర్ అనే మహిళ తన దంత వైద్యుని కోసం ఎదురుచూస్తూ ఆయన కార్యాలయంలో యాధృచ్ఛికంగా సదరు పత్రికలో ఆనందీబాయి గురించి చదివింది. వైద్యవిద్య చదవాలన్న ఆనందీబాయి తపన, దాన్ని ప్రోత్సహిస్తున్న భర్త యొక్క వృత్తాంతం ఆమెను కదిలించింది. ఆనందీబాయికి ఉత్తరం వ్రాసి తాను ఆనందీబాయి అమెరికాలో ఉండటానికి వసతి సహాయం చేయగలనని ముందుకు వచ్చింది. కార్పెంటర్‌కు, ఆనందీబాయికి మధ్య అనేక విషయాలపై ఉత్తరప్రత్యుత్తరాలు నడిచాయి. వారు పరస్పరం సాగించిన ఉత్తర ప్రత్యుత్తరాలలో బాల్యవివాహం కారణంగా స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలు కూడా ఒకటి కావటం విశేషం.

" సెరంపోర్ కాలేజ్" హాలులో ఆనందీబాయి ఉపన్యసించిన సమయంలో తాను వైద్యవిద్యను అభ్యసించడానికి అమెరికా ఎందుకు వెళ్ళాలనుకుంటుందో వెల్లడించారు. అనందీబాయి, ఆమె భర్త అనుభవించిన ఇబ్బందుల గురించి తన ఉపన్యాసంలో వివరించారు. భారత దేశంలో హిందూ మహిళా వైద్యురాళ్ల అవసరం గురించి, అలాగే ఆమె భారత దేశంలో మహిళా వైద్య కళాశాల ప్రారంభించడం తన లక్ష్యమని వివరించారు. అయితే తాను క్రైస్తవ మతాన్ని స్వీకరించనని మాత్రం నొక్కి వక్కాణించారు. ఆమె ఉపన్యాసం దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. భారతదేశం నలుమూలల నుండి ఆర్థికసహాయం చేస్తామని సందేశాలు ఆమె అందుకున్నారు. ఆమె విద్యకు సహాయంగా అప్పటి భారత వైస్రాయి కూడా 200 రుపాయల ఆర్థికసాయం పంపారు. భర్తకు అమెరికాలో ఉద్యోగం లభించని కారణంగా అనందీబాయి మాత్రం ఒంటరిగా ఉన్నత విద్యాభ్యాసానికి అమెరికా వెళ్లారు.
ఆనందీబాయి కలకత్తా నుండి న్యూయార్క్ వరకూ నౌకలో ప్రయాణం చేసారు. ఈ ప్రయాణంలో ఆమెకు తోడుగా ఇద్దరు ఆంగ్ల మహిళలు ఉన్నారు.
విపరీతమైన వ్యతిరేకతల నడుమ ఆమె 1883 జూన్ మాసంలో వైద్య విద్యాభ్యాసానికి అమెరికాలో అడుగు పెట్టారు. 1883 జూన్ లో న్యూయార్క్‌లో ఈమెను స్వాగతించ డానికి కార్పెంటర్ వచ్చింది. అమెరికాలో మిసెస్ కార్పెంటర్ అతిథిగా ఆమె ఇంటికి చేరుకున్నారు. న్యూయార్క్ లో 1983లో థియోడిసియా కార్పెంటర్ ఆనందీబాయి బస, పోషణ బాధ్యత వహించింది. ఆనందీ, కార్పెంటర్ అత్యంత ఆత్మీయులుగా మారారు. కార్పెంటర్ ఆనందీబాయిని కుమార్తెగా భావించి అభిమానించింది. ఆనందిని చూసి కార్పెంటర్ విస్మయం చెందగా, అమెరికా వైవిధ్యం అనందినీని విస్మయ పరిచాయి.





పెన్సిల్వేనియా మహిళా వైద్యకాలేజీలో వైద్యవిద్యకై ఆమె దరఖాస్తు చేసుకున్నారు. మొట్ట మొదటి మెడికల్ క్యాంప్ నిర్వహించిన పెంసిల్వేనియా మెడికల్ కాలేజ్ వారికి ఆమె తనూ పాల్గొనేందుకై ఒక లేఖ వ్రాసారు. అదే ప్రపంచ మొట్టమొదటి మహిళా మెడికల్ క్యాంప్. (ఇది ప్రపంచంలోనే ఈ తరహా మొదటి కార్యక్రమం). రేచెల్ బాడ్లీ, కాలేజీ డీన్, ఆమెకు ఈ విద్యా కోర్సుకై అర్హతను ఇచ్చారు. ఫిలడెల్ఫియా విశ్వ విద్యాలయంలో ఆమెను వదిలిన సందర్భంలో కార్పెంటర్ పసిపిల్లలా విలపించడం వారి మధ్య అనుబంధాన్ని తెలియ జేస్తుంది. కాలేజీ సెక్రెటరీ, సూపరింటెండెంట్ సుదూరం నుండి విద్యాభ్యాసానికి వచ్చిన ఆనందీ గోపాలును చూసి ప్రభావితమై ఆమెకు అక్కడ ఉన్న 3 సంవత్సరాలు 600 అమెరికన్ డాలర్లను ఉపకార వేతనం ఏర్పాటు చేసింది. 19వ యేట ఆమె తన వైద్య విద్యను ప్రారంభించారు. అయితే ఆమె అమెరికాలో ఎదుర్కొన్న ప్రధాన సమస్య శీతోష్ణస్థితి. అయినా ఆమెకు కాలేజి వారు ఏర్పాటు చేసిన గదిలో సరైన " ఫైర్ ప్లేస్ " లేనందున ఫైర్ ప్లేస్ నుండి అత్యధికంగా పొగరావడం వలన ఆమెకు చలి కాని లేక పొగ కాని భరించ వలసిన పరిస్థితి ఎదురైంది. రెండు సంవత్సరాల అమెరికా వాసం తరువాత ఆమెకు అపస్మారకం, తీవ్రజ్వరం అధికమైంది. అప్పుడు మొదలైన దగ్గు ఆమెను చివరి వరకు వదిలి పెట్టలేదు. ఆమె తీవ్ర ఆరోగ్య సమస్యలతో మూడు సంవత్సరాల ఉన్నత విద్యాభ్యాసం పూర్తిచేసి ఫైనల్ పరీక్షలు రాశారు. 1886 మార్చి 11 న ఆమె వైద్య విద్యలో డాక్టరేట్ సాధించింది. ఆమె పరిశోధనాంశం "ఆర్య హిందువులలో స్త్రీ జననాంగ – శిశు సంబంధిత వైద్యం". స్నాతకురాలయిన సందర్భంలో విక్టోరియా మహారాణి ఆమెకు శుభాకాంక్షలతో ఒక సందేశాన్ని పంపారు. ఆమె పట్టభద్రోత్సవంలో ఆమె భర్త కూడా పాల్గొన్నాడు. ఆ ఉత్సవంలో ఆమెను మొట్టమొదటి భారతీయ వైద్యురాలుగా పేర్కొనడం ఆమెకు మరపురాని అనుభూతిని కలుగజేదిందని ఆమె తన కథనాలలో పేర్కొన్నారు. ఆమె ఆరోగ్యం రోజుకు రోజుకు దిగ జారడంతో ఆమె భర్త ఆమెను ఫిలడెల్ఫియా స్త్రీల ఆసుపత్రిలో చేర్చారు. ఆమెకు క్షయ వ్యాధిగా నిర్ధారించ బడింది. అయినా వ్యాధి ఇంకా ఊపిరి తిత్తులను చేరలేదు. వైద్యులు ఆమెను భారత దేశానికి తిరిగి వెళ్ళమని సలహా ఇచ్చారు. అందుకు ఆమె అంగీకరించింది. కొల్హాపూరు సంస్థానంలో వైద్యురాలిగా పని చేయడానికి వచ్చిన అవకాశాన్ని స్వీకరించింది.

భారత దేశానికి తిరుగు ప్రయాణం చేసే సమయంలో ఆనందీబాయి ఆరోగ్యం మరింత దిగజారింది. నౌకా ప్రయాణం చేసే సమయంలో ఆమెకు చికిత్స చేయడానికి వైద్యులు నిరాకరించారు. వైద్యులు చికిత్స చేయడానికి నిరాకరించడానికి కారణం ఆమె భారతీయురాలు కావడమే. 1886 చివరి భాగంలో, ఆనంది బాయి భారత దేశానికి తిరిగి వచ్చారు. దేశం ఆమెకు ఘనంగా స్వాగతం పలికింది. ఆమె కొల్హాపూర్ సంస్థానానికి వైద్యురాలిగా నియమించ బడింది. అల్బర్ట్ ఎడ్వర్డ్ వైద్య శాలలోని మహిళా వార్డుకు అధికారిణిగా బాధ్యతలను అప్పగించ బడ్డాయి.

కలకత్తా చేరిన తరువాత ఆనందీభాయి బలహీనత, నిరంతర తలనొప్పి, తరచూ జ్వరం, ఆయాసాలతో బాధ పడ్డారు. థియోడిసియా ఆమెకు అమెరికా నుండి ఔషధాలను పంపింది. తరువాత ఆమె ఆయుర్వేద చికిత్స కొరకు కజిన్ ఇంట్లో బసచేసింది. ఆయుర్వేద వైద్య నిపుణుడు ఆమె నౌకాయానం చేసి విదేశాలకు వెళ్ళి సంప్రదాయ సరిహద్దులు దాటినందుకు ఆమెకు చికిత్స చేయడానికి నిరాకరించాడు. భారత దేశానికి తిరిగి వచ్చిన ఒక్క సంవత్సరం లోపుగానే ఫిబ్రవరి 26, 1887 తేదీన 22 సంవత్సరాల చిరుత ప్రాయంలో ఆనందీభాయి వ్యాధి బాధతో తుదిశ్వాస విడిచారు. ఆనందీబాయి మరణానికి దేశం అంతటా విషాదం ఆవరించింది. సాంప్రదాయ హిందూ అంత్యక్రియల కర్మల ప్రకారం దహన సంస్కారాలు జరిగాయి. ఆనందీబాయి చితాభస్మం థియోడిసియా కార్పెంటర్ కు పంప బడింది. కార్పెంటర్ వాటిని పూకిప్సీ, న్యూయార్క్ లోని తమ కుటుంబ శ్మశాన వాటికలో భద్ర పరిచారు. ఆమె సమాధి శిలా ఫలకాన్ని ఈ శ్మశాన వాటికలో ఇప్పటికీ చూడవచ్చు.

అమెరికాలో ప్రసిద్ధ స్త్రీవాద రచయిత, సంస్కరణకర్త అయిన కారోలైన్ వెల్స్ హీలీ డాల్ 1888లోనే ఆనందీబాయి ఆత్మ కథను వ్రాసింది. దూరదర్శన్ ఆనందీబాయి జీవితమును ఆధారముగా చేసుకొని తీసిన ధారావాహిక "ఆనందీ గోపాల్"ను ప్రసారం చేసింది. ఈ ధారా వాహికకు కమలాకర్ సారంగ్ దర్శకత్వం వహించారు. శ్రీకృష్ణ జనార్ధన జోషి తన మరాఠీ నవల "ఆనందీ గోపాల్"లో ఆనందీబాయి జీవితం లోని కొన్ని ఘటనలను పొందు పరిచారు. ఈ నవల ఆషా దామ్లే ద్వారా ఆంగ్లంలోకి సంక్షిప్త రూపంలో అనువాదం చేయ బడింది. అదే పేరుతో రాంజీ జోగ్లేకర్ ఒక నాటకాన్ని కూడా రూపొందించారు. బహుళ మీడియా సంస్థలు ఆమె జీవిత కథను సినిమాలు మరియు సీరియల్స్ లోకి స్వీకరించాయి. ఆనందీ గోపాల్ అనే మరాఠీ బయోపిక్ కూడా విడుదలైంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

---

# ప్యారిస్ ముఖద్వారం ఈఫిల్ టవర్

## "ప్రపంచ ఈఫిల్ టవర్ దినోత్సవం"



ప్రపంచంలోనే అత్యద్భుత కట్టడాల్లో ప్రధానమైనదిగా ప్యారిస్ నగరంలో సగర్వంగా నిలబడిన ఐరన్ లోహ కట్టడంగా "ఈఫిల్ టవర్"కు పేరుంది. ప్రతి ఏట 7 మిలియన్ల ప్రజలు దర్శించుకునే ఈ అరుదైన లోహ కట్టడం 1930 వరకు ప్రపంచంలోనే అతి పెద్ద నిర్మాణంగా నిలబడింది. 1930 తర్వాత అతి పెద్ద నిర్మాణంగా న్యూయార్క్ నగరంలో క్రిస్లర్ భవనం పేరు తెచ్చుకున్నది). 100వ ఫ్రెంచ్ రెవొల్యూషన్‌కు గుర్తుగా నిర్మించబడిన ఈఫిల్ టవర్ 31 మార్చి 1889న ప్రారంభించబడింది. ప్రఖ్యాత సివిల్ ఇంజనీర్ గస్టవ్ ఈఫిల్ నిర్మించిన ఈ కట్టడాన్ని 31 మార్చి 1889న ఆయన చేతుల మీదగానే ప్రారంభోత్సవం చేయడం, పై భాగాన ఫ్రాన్స్ జాతీయ పతాకం ఎగిరేయడం గమనార్హం. 28 జనవరి 1887న ప్రారంభమైన కట్టడం 31 మార్చి 1889 వరకు కొనసాగింది. 2 సంవత్సరాల, 2 నెలల, 5 రోజుల్లో నిర్మించిన ఈఫిల్ టవర్ పై భాగానికి చేరడానికి 1,710 మెట్లు ఏర్పాటు చేశారు.

ఐరన్ మాంత్రికుడు – గస్టవ్ ఈఫిల్ :

ప్యారిస్ నగర నడి బొడ్డున 'సీన్ నదీ' తీరాల నిర్మించిన ఈఫిల్ టవర్ అద్భుత కట్టడాన్ని దర్శించడానికి సాలీనా మిలియన్ల పర్యాటకులు రావడం జరుగుతుంది. యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడంగా కూడా గుర్తింపు పొందిన ఈఫిల్ టవర్ ఎత్తు 330 మీటర్లు లేదా 1,083 అడుగులు ఉంటుంది. 2025, 31 మార్చిన 136వ పుట్టిన రోజు జరుపుకుంటున్న ఈఫిల్ టవర్ ప్రపంచ మానవాళి దృష్టిని ఆకర్షిస్తూనే ఉన్నది. ఈఫిల్ టవర్ నిర్మాణానికి 18,000 వివిధ లోహ భాగాలను వినియోగించడం, ఇందులో మ్యూజియమ్, రెస్టారెంట్లు, ఈఫిల్ సమావేశ మందిరం కూడా ఉండడం విశేషం. 'ఐరన్ మాంత్రికుడు'గా పేరొందిన ఈఫిల్ టవర్ ఇంజనీరింగ్ ప్రతిభ ప్రశంసనీయమే కాదు ప్రేరణాత్మకం కూడా.

ఫ్రాన్స్ వారసత్వ సంపదగా సగర్వంగా నిలబడిన లోహ నిర్మిత ఈఫిల్ టవర్ మానవాళి శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాలకి గీటు రాయి వలె నిలుస్తున్నది. సివిల్ ఇంజనీర్ గస్టవ్ ఈఫిల్ చూపిన అత్యద్భుత ప్రతిభకు నేటికీ ప్రపంచ మానవాళి ఆశ్చర్యపడుతూనే ఉన్నది. 31 మార్చి "ప్రపంచ ఈఫిల్ టవర్ దినోత్సవం" శుభవేళ ఈ నిర్మాణంలో శ్రమించిన ఇంజనీర్లు, కార్మికులకు ఘన నివాళులు అర్పిస్తూ వారి అంకితభావానికి హారతి పడదాం.

**– డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

మంగళవారం, తెలంగాణ
31 మార్చి 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం


## ఆదర్శ పంచాయతీ వైపుగా అభివృద్ధి జరగాలి





**పాలేరు, మార్చి 30( నినాదం):** సుర్దేపల్లి పంచాయతీ ఆదర్శ పంచాయతీ గా అభివృద్ధి పనులు జరగాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని సుద్దేపల్లి పంచాయతీ లో సోమవారం పర్యటించారు.తొలుత గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.పారిశద్ధ్య పనుల పై పలు సూచనలు చేశారు. అనంతరం పంచాయతీ కార్యాలయం లో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.జిల్లాలోనే పంచాయతీ ని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు పాలకవర్గం కృషి చేయాలని సూచించారు. ఉత్తమ పంచాయతీ అవార్డు పొందేలా అభివృద్ధి పనులు జరగాలని సూచించారు. పారిశుద్ధ్యం పట్ల అప్రమతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గరిడేపల్లి సుజాత, పంచాయతీ కార్యదర్శి రెమళ్ల నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు గరిడేపల్లి రామరావు. బండారుపల్లి వెంకటేశ్వరరావు, లక్ష్మణావు, మున్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి బౌద్ధ స్తూపం అభివృద్ధికి కేంద్రం దృష్టి సారించాలి



**పాలేరు, మార్చి 30( నినాదం):** జాతీయ బౌద్ధ పర్యాటక సర్క్యూట్‌లో ఈ ప్రాంతాన్ని చేర్చాలి లోక్‌సభలో 377 నిబంధన ద్వారా ప్రస్తావించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి...న్యూ ఢిల్లీ: ఖమ్మం జిల్లా నేలకొండపల్లి బౌద్ధ స్తూపాన్ని అభివృద్ధి చేసి, జాతీయ బౌద్ధ పర్యాటక సర్క్యూట్ లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి. సోమవారం లోక్‌సభలో 377 నిబంధన కింద ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, ఈ ప్రాచీన వారసత్వ కట్టడాన్ని సంరక్షించేందుకు తక్షణ చర్యలు అవసరమని ఆయన పేర్కొన్నారు.

**చారిత్రక ప్రాముఖ్యత ఉన్న స్తూపం..**
నేలకొండపల్లి బౌద్ధ స్తూపం దక్షిణ భారతదేశంలో ముఖ్యమైన బౌద్ధ వారసత్వ క్షేత్రంగా నిలిచింది. శాతవాహన, ఇక్ష్వాకు రాజవంశాల కాలంలో (క్రీ.శ. 3–4 శతాబ్దాలు) ఇది వికాసం సాధించినట్లు పురావస్తు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. తవ్వకాలలో మహాస్తూపాలు, విహారాలు, ఇటుక నిర్మాణాలు, బుద్ధ విగ్రహాలు, రోమన్–భారతీయ నాణేలు వెలుగులోకి రావడం దీని ప్రాధాన్యతను మరింత స్పష్టంచేస్తోంది.

**సదుపాయాల కల్పన అవసరం..!**
ఇంత ప్రాముఖ్యత ఉన్నప్పటికీ ఈ స్థలం ఇప్పటికీ నిర్లక్ష్యానికి గురవుతోందని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. సరైన రహదారులు, సూచిక బోర్డులు, పారిశుద్ధ్యం, భద్రత వంటి మౌలిక సదుపాయాలు లేవని, సంరక్షణ లోపంతో నిర్మాణాలు దెబ్బతింటున్నాయని కూడా సూచించారు.

**జాతీయ బౌద్ధ పర్యాటక వలయంలో నేలకొండపల్లిని చేర్చాలి**
పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సమగ్ర సంరక్షణ చేపట్టాలని, స్థలంలో మ్యూజియం మరియు ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు.అలాగే జాతీయ బౌద్ధ పర్యాటక వలయంలో నేలకొండపల్లిని చేర్చితే దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు.ఈ వారసత్వ కట్టడాన్ని పరిరక్షిస్తూ, తెలంగాణలో సాంస్కృతిక పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు.

## మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

### కె.వి.రామిరెడ్డి డిమాండ్







**పాలేరు, మార్చి 30( నినాదం):** పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో సిపిఎం మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి మాట్లాడుతూ మండలంలో సుమారు 30,వేల ఎకరాలలో వరిసాగుచేసి, కోతలు ప్రారంభించారని ఇంతవరకు ఒక్క కొనుగోలుకేంద్రం ప్రారంభించలేదని విమర్శించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేనందున రైతులు తక్కువ ధరకే ప్రైవేటు వ్యాపారస్తులకి, ధాన్యం అమ్ముకోవాల్సి వస్తున్నదని వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మండలంలో సుమారు 5,వేలఎకరాలు మొక్కజొన్నసాగుచేసారని మొక్కజొన్న కొనుగోలుకేంద్రాలు మార్కెట్ ద్వారా ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన ఇంతవరకు అమలుకు నోచుకోలేదని విమర్శించారు అలాగే మొక్కజొన్న ఎకరానికి 25 కింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామని నిబంధన విరుద్ధమైనదని ఆ నిబంధనని వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఏప్రిల్ నెల చివర వరకు సాగర్ జలాలు కాలవ చివర పంట పొలాలు,ఇప్పుడే పొట్ట దశకు ఉన్నాయని ఆ పంట పొలాలని రక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రచ్చ నరసింహారావు కట్టుకోల వెంకన్న ఎడ్ల తిరుపతిరావు దుగ్గి నరసింహారావు కాల్వ కోటేశ్వరరావు పెరుమాళ్ళ బలుసు,ప్రమీల పాల్గొన్నారు.

## కాలువలు పూర్తికాక ఎండబారుతున్న పంటలు

### నెలలో పనులు పూర్తి చేయకపోతే రైతుల తిరుగుబాటు

### కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ది సుదర్శన్ రెడ్డి డెడ్‌లైన్





**నల్లబెల్లి,మార్చి 30 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో రంగయ్య చెరువు ప్రాజెక్ట్ కాలువల నిర్మాణ పనులు నిలిచిపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. సాగునీరు అందక వేల ఎకరాల్లో పంటలు ఎండిపోతుండగా, ఈ అంశంపై రైతులు ఆందోళనకు దిగారు. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు మండలం రుద్రగూడెంలో రంగయ్య చెరువు కాలువ వద్ద రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. సాగునీరు విడుదల చేసి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలుపగా, హాజరై రైతులతో మాట్లాడారు.గోదావరి జలాలతో రూపుదిద్దుకున్న ప్రాజెక్ట్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి నాయకత్వంలో గోదావరి జలాలను నర్సంపేట ప్రాంతానికి తరలించే క్రమంలో రంగయ్య చెరువు ప్రాజెక్ట్‌ను రూపొందించినట్లు తెలిపారు. సుమారు 3.5 టీఎంసీ నీటిని చెరువుకు తరలించే పనులు పూర్తయ్యాయని, లెఫ్ట్, రైట్, మెయిన్ కాలువల ద్వారా 32,500 ఎకరాలకు సాగునీరు అందేలా ప్రణాళిక రూపొందించామని వివరించారు.

**87 శాతం పూర్తయినా నిలిచిన పనులు**
ప్రాజెక్ట్ పనుల్లో 87 శాతం పూర్తయినప్పటికీ మిగిలిన కాలువల పనులు గత రెండేళ్లుగా నిలిచిపోయాయని ఆరోపించారు. నీరు అందుబాటులో ఉన్నప్పటికీ చిన్నపాటి పనులు పూర్తి చేయకపోవడంతో రైతుల పంటలు ఎండిపోతున్నాయని విమర్శించారు. 40 కోట్ల నిధులు వినియోగం లేకపోవడం,కాలువల నిర్మాణం, మరమ్మతుల కోసం సుమారు 40 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని వినియోగించడంలో ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. కొత్తగా నిధులు అవసరం లేకపోయినా ఉన్న నిధులను ఖర్చు చేయకపోవడం రైతులకు నష్టం కలిగిస్తోందని అన్నారు.

**ప్రభుత్వంపై ఆరోపణలు**
ఇరిగేషన్ శాఖ మంత్రి , ముఖ్యమంత్రి , స్థానిక ఎమ్మెల్యే లు ప్రాజెక్ట్‌పై సమీక్ష నిర్వహించలేదని ఆరోపించారు. రాజకీయ కారణాలతో పనులు ఆలస్యం చేస్తున్నారని విమర్శించారు.

**68 గ్రామాల రైతులకు నష్టం**
నర్సంపేట, నల్లబెల్లి, దుగ్గొండి మండలాలకు చెందిన 68 గ్రామాల రైతులు సాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే వేల ఎకరాల్లో పంటలు పండే అవకాశం ఉన్నప్పటికీ పనులు నిలిచిపోవడం రైతులకు నష్టం కలిగిస్తోందని చెప్పారు.నెల రోజుల్లో పూర్తి చేయాలి,మిగిలిన కాలువల పనులను వెంటనే ప్రారంభించి నెల రోజుల్లో పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎండాకాలం ముగిసేలోపు పనులు పూర్తి చేసి రెండో పంటకు నీరు అందించాలని కోరారు.తీవ్ర హెచ్చరికలు నిర్దిష్ట గడువులో పనులు పూర్తి చేయకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే నర్సంపేట కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోజడ్పీ వైస్ చైర్మన్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మండల పార్టీ అధ్యక్షుడు,మండల ఎన్నికల కన్వీనర్,మాజీ ఎంపీపీలు మాజీ జడ్పిటీసిలు, నియోజకవర్గ, మండల పార్టీ నాయకులు,క్లస్టర్ బాధ్యులు వైస్ ఎంపీపీలు,అనుబంధ సంఘాల నాయకులు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు సర్పంచులు, ఉపసర్పంచులు పార్టీ కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.నీళ్లు ఉన్నా కాలువలు పూర్తి చేయకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం అని విమర్శించారు. వెంటనే చర్యలు తీసుకుని రైతాంగానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.

## ముచ్చింపుల తండాలో ఘనంగా సివిల్ రైట్స్ డే సదస్సు

- ఎస్సీ, ఎస్టీ హక్కులపై విస్తృత అవగాహన
- గ్రామస్థులతో అధికారుల ప్రత్యక్ష సంభాషణ




**నల్లబెల్లి, మార్చి 30 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ముచ్చింపుల తండా,సివిల్ రైట్స్ డే సందర్భంగా గ్రామంలో అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. గ్రామంలో సామాజిక సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని చైతన్యాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మహిళలు, యువత, పెద్దలు పాల్గొని సదస్సును విజయవంతం చేశారు. ప్రభుత్వ శాఖల నుండి గౌరవ ఎస్సై నల్లవెల్లి ఎంపీఓ , ఎంఈఓ , ఎంఏఓ విద్యుత్ శాఖ ఏఈ ఏపీవో (ఈజీఎస్) , ఎంఓ , పీహెచ్సీ నల్లవెల్లి ఆర్ఐ సంపత్ రెవెన్యూ శాఖ అధికారులు హాజరై తమ తమ విభాగాల నుంచి ప్రజలకు అవగాహన కల్పించారు.సదస్సులో ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీ నివారణ) చట్టంపై అధికారులు విస్తృతంగా వివరణ ఇచ్చారు. ఈ చట్టం ద్వారా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు లభించే రక్షణలు, హక్కులు, న్యాయ పరిరక్షణ చర్యలు గురించి వివరించారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలపై జరిగే అన్యాయాలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం కల్పించిన చట్టపరమైన అవకాశాలను ప్రజలకు తెలియజేశారు.భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడిన మౌలిక హక్కులు, సమానత్వ హక్కు, విద్యా హక్కు, ఉపాధి అవకాశాలు, సంక్షేమ పథకాలు వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ప్రతి పౌరుడు తన హక్కులను తెలుసుకొని వాటిని వినియోగించుకోవడం ఎంతో ముఖ్యమని అధికారులు సూచించారు. గ్రామ నాయకులు తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి భట్టు సాంబయ్య , శ్రీరాముల శంకరయ్య, శ్రీరాముల కోటేశ్వర్లుమాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, సామాజిక ఐక్యత కోసం ఇలాంటి సదస్సులు అవసరమని పేర్కొన్నారు. గ్రామంలో చట్టాలపై అవగాహన పెరిగితే అన్యాయాలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు.సదస్సు సందర్భంగా గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారుల ముందుంచి వివరణలు పొందారు. అధికారులు వాటిపై స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సదస్సు గ్రామ ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడమే కాకుండా, వారి హక్కుల పరిరక్షణపై విశ్వాసాన్ని పెంచింది. సామాజిక న్యాయం, సమానత్వం సాధనలో ఇలాంటి కార్యక్రమాలు మరింత అవసరమని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

## అసెంబ్లీ ముట్టడి నెపంతో ఉద్యమకారుల అరెస్ట్

- నల్లబెల్లి పోలీసుల బైండోవర్ చర్యపై ఆగ్రహం




**నల్లబెల్లి, మార్చి 30 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్నారని నెపంతో నల్లబెల్లి మండలానికి చెందిన పలువురు ఉద్యమకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని బైండోవర్ చేయడం స్థానికంగా ఉద్రిక్తతకు దారితీసింది. ఈ చర్యపై ప్రజా సంఘాలు, ఉద్యమకారులు తీవ్రంగా స్పందిస్తూ ప్రజాస్వామ్య హక్కులను అణగదొక్కే చర్యగా విమర్శిస్తున్నారు.
పోలీసుల వివరాల ప్రకారం, శాంతిభద్రతల దృష్ట్యా ముందస్తు చర్యగా ఈ అరెస్టులు చేపట్టినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు వెళ్లే అవకాశముందని భావించి, ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు.
ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు చేయకముందే అరెస్టులు చేయడం సరైంది కాదని ఉద్యమకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగబద్ధంగా కల్పించబడిందని, పోలీసుల చర్యలు ఆ హక్కులను హరించేవిగా ఉన్నాయని పేర్కొంటున్నారు.పోలీసులు అదుపులోకి తీసుకుని బైండోవర్ చేసిన వారిలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు,తెలంగాణ ఉద్యమకారుడు, బీజేపీ జిల్లా కార్యదర్శి,ఉద్యమకారుల ఫోరం నల్లబెల్లి మండల కోశాధికారి,నల్లబెల్లి మండల ఉపాధ్యక్షుడు ఉన్నారు.

**ప్రజా సంఘాల ఆగ్రహం**
ఈ అరెస్టులను ప్రజాస్వామ్య విరుద్ధ చర్యలుగా పరిగణిస్తూ ఉద్యమకారులు, ప్రజా సంఘాల నాయకులు మండిపడ్డారు. ప్రభుత్వం విమర్శలను,అణచివేయడానికి పోలీసులను ఉపయోగిస్తోందని ఆరోపించారు.శాంతియుతంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలనే ఉద్దేశంతో వెళ్తున్న వారిని అడ్డుకోవడం సరికాదని పేర్కొన్నారు.

**పోలీసుల వివరణ**
మరోవైపు, శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్త చర్యగా బైండోవర్ చేసినట్లు పోలీసులు తెలిపారు. పరిస్థితులు అదుపులో ఉండేలా చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ఈ ఘటనతో నల్లబెల్లి మండలంలో ఉద్రిక్తత నెలకొంది. అరెస్టయిన వారిని విడుదల చేయాలని స్థానిక నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం చేయవద్దని హెచ్చరిస్తున్నారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణపై చర్చకు దారితీసిన ఈ ఘటనపై ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉందని ప్రజా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## ప్రజాముఖి కార్యక్రమంతో సమస్యలకు పరిష్కారం





- సర్పంచ్ మర్రి సంధ్య తక్షణ స్పందన

**అశ్వాపురం, మార్చి 30( నినాదం):** మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రజాముఖి కార్యక్రమాన్ని సర్పంచ్ మర్రి సంధ్య ప్రారంభించారు. గ్రామ ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన గ్రామ యువకుడు బుర్రి హరీష్ తన నివాసానికి సమీపంలో ఉన్న ఖాళీ స్థలంలో చెత్త పేరుకుపోవడంతో దోమలు అధికంగా పెరిగి, విషపూరితమైన పాములు సంచరిస్తున్నాయని వినతి పత్రం రూపంలో సర్పంచ్ దృష్టికి తీసుకొచ్చాడు.వినతి అందుకున్న వెంటనే స్పందించిన సర్పంచ్ మర్రి సంధ్య, సంబంధిత ప్రదేశానికి వెళ్లి పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. సమస్య నివారించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చల్లమల్ల శివారెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.ప్రజల సమస్యలపై తక్షణ స్పందన చూపిన సర్పంచ్‌ను గ్రామస్థులు అభినందించారు. ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలను పరిష్కరించేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని సర్పంచ్ తెలిపారు.

## వాహన తనిఖీల్లో గంజాయి స్వాధీనం..

### నలుగురిపై కేసు

### 1 కేజీ 150 గ్రాముల గంజాయి స్వాధీనం

### వాహనం సీజ్... నిందితులు రిమాండ్‌కు



**అశ్వాపురం, మార్చి 30 (నినాదం):** అశ్వాపురం మండల పరిధిలోని గొల్లగూడెం వద్ద పోలీసుల వాహన తనిఖీలలో గంజాయి రవాణా చేస్తున్న నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం, సాధారణ తనిఖీలలో భాగంగా ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో వాహనాలను పరిశీలిస్తున్న సమయంలో ఒక కారు అనుమానాస్పదంగా కనిపించింది. వెంటనే ఆ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అందులో సుమారు 1 కేజీ 150 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దీని అంచనా విలువ రూ.57,500గా అధికారులు తెలిపారు.ఈ ఘటనకు సంబంధించి హైదరాబాద్‌కు చెందిన ముస్తాపూర్ రాహుల్, ముస్తాపూర్ ప్రశాంత్, బిత్తిరి విజయ్ కుమార్, యోగేంద్ర జాదవ్ అనే నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు ఒడిశా రాష్ట్రంలోని మల్కానగిరి జిల్లా కోరుకొండ ప్రాంతం నుండి గంజాయిని తీసుకువస్తున్నట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.ఈ నేపథ్యంలో నిందితులపై కేసు నమోదు చేసి, వారిని అరెస్టు చేసి న్యాయస్థానానికి హాజరుపరచగా రిమాండ్‌కు పంపినట్లు వెల్లడించారు. అదేవిధంగా గంజాయి రవాణాకు ఉపయోగించిన కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల రవాణా గురించి ఎవరికి అయినా సమాచారం తెలిసిన పక్షంలో డయల్ 100కు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలను కోరారు.

## మండుతున్న ఎండల్లో మానవతా సేవ

### చలివేంద్రం ప్రారంభించిన ఎంపీడీఓ



**అశ్వాపురం, మార్చి 30 (నినాదం):** మండల పరిధిలోని మొండికుంట గ్రామ పంచాయతీలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని సోమవారం ఎంపీడీఓ ముత్యాల రావు ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని మొండికుంట గ్రామ సర్పంచ్ మర్రి సంధ్య ఆధ్వర్యంలో గ్రామ పాలకవర్గం సమిష్టిగా నిర్వహించింది. గ్రామంలో నీటి అవసరం ఎక్కువగా ఉండే ప్రాంతాన్ని ఎంపిక చేసి చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు, ముఖ్యంగా ప్రయాణికులకు, కూలీలకు చల్లని తాగునీరు అందేలా చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ ముత్యాల రావు మాట్లాడుతూ వేసవి కాలంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చాలా అవసరమని, గ్రామ ప్రజలకు ఉపశమనం కలిగించే ఈ చర్య ప్రశంసనీయమని అన్నారు. ప్రజలు కూడా శుద్ధమైన నీటిని వినియోగిస్తూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ గ్రామ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. వేసవిలో ఎవరూ నీటి కొరతతో ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సంధ్య, గ్రామ పెద్దలు, పాలకవర్గ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, తెలంగాణ

31 మార్చి 2026


# మానవత్వానికి నిలువుటద్దం

## ఐదో ఏట అడుగుపెట్టిన జేఎస్ఆర్ ఉచిత మంచినీటి వారధి

### బాటసారుల దాహాన్ని తీరుస్తూ జనానికి తోడుగా నిలుస్తున్న జెఎస్ఆర్

### ఉచితంగా చల్లని నీరు అందిస్తుండడంతో ప్రజల హర్షం







**హుస్నాబాద్, మార్చి, 30(నినాదం):** హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎండలు మండుతున్న వేళ, బాటసారుల దాహార్తిని తీరుస్తూ జేఎస్ఆర్ తన సేవా గుణాన్ని చాటుకుంటున్నాడు. గత నాలుగు ఏళ్లుగా నిరంతరాయంగా కొనసాగుతున్న ఈ ఉచిత మంచినీటి పంపిణీ కార్యక్రమం, ఈ ఏడాది విజయవంతంగా ఐదవ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. నియోజకవర్గవ్యాప్తంగా దాదాపు 18 ప్రధాన కేంద్రాలలో ఆధునిక వాటర్ కూలర్లను ఏర్పాటు చేసి, ప్రజలకు శుద్ధి చేసిన చల్లని త్రాగునీటిని అందిస్తూ జలదానమే మిన్న అని నిరూపిస్తున్నాడు. సాధారణంగా వేసవి కాలంలో బయట లీటర్ వాటర్ బాటిల్ కొనాలంటే 20 రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఈ పరిస్థితుల్లో పేదలు, కూలీలు, ఆటో డ్రైవర్లు మరియు బాటసారుల ఇబ్బందులను గుర్తించిన జేఎస్ఆర్, రూపాయి ఖర్చు లేకుండా నాణ్యమైన నీటిని అందరికీ అందుబాటులోకి తెచ్చాడు. కేవలం నీరు అందించడమే కాకుండా, అది ఆరోగ్యకరమైన పద్ధతిలో శుద్ధి చేసిన నీరై ఉండాలని ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ఇక్కడి విశేషం. ప్రతి రోజూ ఆయా కేంద్రాల్లో నీటి నాణ్యతను, కూలింగ్ వ్యవస్థను పర్యవేక్షిస్తూ ప్రజలకు ఏ ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఈ సేవా కార్యక్రమం పట్ల స్థానిక ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోంది. "ఎండల్లో పని ముగించుకుని దాహంతో వస్తే, చల్లటి నీరు ఇక్కడ ఉచితంగా దొరుకుతుంటే ప్రాణం లేచి వచ్చినట్లు ఉంది. బయట నీళ్లు కొనే స్తోమత లేని మాకు, జేఎస్ఆర్ పెద్ద అండగా నిలిచాడు" అని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కూడళ్లలో ఉన్న ఈ కేంద్రాలు ఆటో డ్రైవర్లు, దినసరి కూలీలకు ఎంతో ఉపశమనాన్ని ఇస్తున్నాయి. జేఎస్ఆర్ చేస్తున్న ఈ జలయజ్ఞం, ఆకలి కంటే దాహం తీర్చడమే కష్టమని తెలిసిన ప్రతి ఒక్కరి హృదయాలను గెలుచుకుంది. సమాజం పట్ల బాధ్యతతో, తన సంపాదనలో కొంత భాగాన్ని ప్రజా సేవకు కేటాయించాలనే దృఢ సంకల్పం జేఎస్ఆర్ను ఈ దిశగా నడిపించింది. కేవలం ఒక్క రోజు సేవతో సరిపెట్టకుండా, వేసవి ముగిసే వరకు నిరంతరాయంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం. దాహంతో ఉన్న వ్యక్తి ముఖంలో కనిపించే తృప్తి, కోటి రూపాయల కంటే విలువైనదని నమ్మే జేఎస్ఆర్ చేస్తున్న ఈ కృషి, నేటి స్వార్థపూరిత లోకంలో మరెంతో మందికి స్ఫూర్తినిస్తోంది. నిస్వార్థంగా సాగుతున్న ఇలాంటి సేవా కార్యక్రమాలు మానవత్వాన్ని బ్రతికిస్తున్నాయని హుస్నాబాద్ ప్రజలు కొనియాడుతున్నారు.

## యువతకు చెల్లింపు ఇంటర్న్‌షిప్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్

**పెద్దపల్లి రూరల్,మార్చి-30(నినాదం):** జిల్లా పరిశ్రమల కేంద్రం,పెద్దపల్లి పరిధిలోని అర్హత కలిగిన యువతకు ప్రైమ్ మినిస్టర్ ఇంటర్న్‌షిప్ స్కీమ్ (రౌండ్-3) కింద దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని జిల్లా పరిశ్రమల అధికారి ఎ.కీర్తి కాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఆధ్వర్యంలో అమలు చేయబడుతూ,దేశంలోని ప్రముఖ కంపెనీలలో చెల్లింపుతో కూడిన ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించబడుతున్నాయని,దీని ద్వారా యువతకు పరిశ్రమల అనుభవం మరియు నైపుణ్యాభివృద్ధి పొందే అవకాశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ పథకం కింద ఎంపికైన అభ్యర్థులకు చేరిక సమయంలో ఒకమారు ?6,000 గ్రాంట్,ప్రతి నెల ?9,000 ఆర్థిక సహాయం అందించబడుతుందని తెలిపారు. ఇంటర్న్‌షిప్ కాలం 6 లేదా 9 నెలలు ఉండి,ప్రముఖ సంస్థల్లో ప్రత్యక్ష అనుభవం పొందే అవకాశం ఉంటుందని వివరించారు.అభ్యర్థుల వయస్సు18 నుండి 25 సంవత్సరాల మధ్య ఉండాలని,పూర్తికాల ఉద్యోగంలో ఉండకూడదని సూచించారు.2026-27 సం,రానికి దరఖాస్తులు ప్రారంభమైనందున అర్హత కలిగిన యువత ష్ట్రజూం://జూఎఙత్వతీఅంష్త్రఙజూ.ఎఝ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు.మరింత సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్1800 116 090 ద్వారా సంప్రదించవచ్చని,జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పరచుకోవాలని జిల్లా పరిశ్రమల అధికారి ఎ.కీర్తి కాంత్ ఆ ప్రకటనలో కోరారు.

## కరీంనగర్ బస్టాండ్ వద్ద సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు

### ద్విచక్ర వాహనాల దొంగతనాల నివారణకు పోలీసుల క్షేత్రస్థాయి పరిశీలన



**కరీంనగర్, మార్చి 30(నినాదం):** కరీంనగర్ ఆర్టీసీ బస్ స్టాండ్ పరిసరాల్లో జరుగుతున్న ద్విచక్ర వాహనాల దొంగతనాలను అరికట్టేందుకు పోలీసు శాఖ పటిష్ట చర్యలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో బస్ స్టాండ్ ప్రాంతంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం అవసరమైన స్థలాలను గుర్తించారు. సోమవారం టౌన్ ఏసీపీ వెంకటస్వామి ఆధ్వర్యంలో పోలీసు అధికారులు బస్ స్టాండ్‌ను సందర్శించి, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. వాహనాల పార్కింగ్ ప్రాంతాలు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలను పరిశీలించి కెమెరాల అమరికకు అనుకూల ప్రాంతాలను ఖరారు చేశారు.ప్రాంతంలో అనుమానాస్పద కదలికలను నిరంతరం పర్యవేక్షించేందుకు 24 గంటల నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం లక్ష్యంగా చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. వాహనదారులు తమ వాహనాలను భద్ర ప్రదేశాల్లోనే నిలపాలని, పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ప్రయాణికుల భద్రత, వాహనాల రక్షణలో ఎలాంటి రాజీ ఉండదని, త్వరలోనే నిఘా వ్యవస్థను పూర్తి స్థాయిలో అమల్లోకి తీసుకువస్తామని అధికారులు స్పష్టం చేశారు.

## చేపలు పట్టడానికి వెళ్లి వ్యక్తి మృతి



**కొల్చారం మార్చి 30 (నినాదం):** మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని సీతారాం తండా కు చెందిన తండ్రివిటల్ వయసు 40 సంవత్సరాలు కులం ఎస్టి లంబాడి వృత్తి కూలి పని సోమవారం తేదీ 30.03.2025 నాడు మధ్యాహ్నం అందాజు 1.00 గంటల సమయంలో శివరాం మరియు తన భార్య ఇస్లావత్ కమ్లి ఇద్దరు కలిసి సీతారాం తండా శివారులో గల రాయికుంట లో చేపలు పట్టడానికి వెళ్లి తన భార్య ఒడ్డుపై ఉండగా శివరాం కుంటలోకి దిగి చేపలు పట్టుచుండగా ప్రమాదవశాత్తుగా నీటిలో మునిగిపోయి చనిపోయినాడు అని ఫిర్యాదురాలు ఆగు విస్లావత్ కమ్లి ఫిర్యాదు ఇవ్వగా నేను ఎస్ఐపి హైమద్ మొహియుద్దీన్ ఎఫ్ ఐ ఆర్ నమోదు పరిచి పరిశోధన ప్రారంభించడమైనది.

## నేడు చేగుంటకు దుబ్బాక ఎమ్మెల్యే రాక

చేగుంట: మార్చి 30 (నినాదం): చేగుంట మండల కేంద్రంలో సాయంత్రం 4 గంటలకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్తప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్, చేక్కులు, పంపిణీ కార్యక్రమం కలదు. అని ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు లబ్ధిదారులు కార్యక్రమానికి హాజరు కాగలరు.అని చేగుంట మండలం తహసీల్దార్ పేర్కొన్నారు.

## అక్రమ పట్టాను రద్దు చేయాలంటూ..

## కార్యాలయం ముందు బాధితుల బైఠాయింపు



**పెద్దపల్లి రూరల్ మార్చి 30(నినాదం):** ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన కుదుదుల మల్లమ్మ అలియాస్ కెంగర్ల మల్లమ్మ అక్రమంగా మా భూమి పట్టా చేసుకుందని,కుదుదుల నర్సింగం వారసులు కుదుదల భాగ్యమ్మ, కుదుదుల చంద్రయ్య,కుదుదుల మల్లయ్య,కుదుదల స్రవంతి,కుదుదల శంకర్ సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించారు.ఈ సందర్భంగా బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మొదటి తరం రామగుండం మండలం కుందనపల్లి గ్రామంలోని కెంగర్ల,రెండో తరం లోకపేటలోని గ్రామం లోని సాగర్ల,ప్రస్తుతం ఎలిగేడు గ్రామంలోని కుదుదుల అనే ఇంటి పేరుతో చలామణి అవుతూ,పలు భూ సమస్యలు సృష్టిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎలిగేడు మండల తహశీల్దార్ కార్యాలయంలో 2017 కు ముందు ఒక వీ.ఆర్.ఏ కు బినామీ వీ.ఆర్.ఏ. కొనసాగి కార్యాలయంలోని భూ రికార్డుల పత్రాలు ప్రైవేటు వ్యక్తులకు అందజేస్తున్నాడన్న ఆరోపణతో అప్పటి అధికారులు సదరు వ్యక్తి ని విధుల నుంచి పక్కకు పెట్టారని గ్రామంలో చిన్న పిల్లల నుండి ముసలి వాళ్లను అడిగిన చెప్తారని అన్నారు.ఎలిగేడు గ్రామ శివారులో 919,62,63,893,894,39 సర్వే నెంబర్లలో గల భూమి కుదుదుల నర్సింగం పేరున పట్టా కలదని పేర్కొన్నారు.అట్టి భూమిని నిజమైన వారసులము అయిన మాకు కాకుండా నకిలీ ఇంటిపేర్లతో చలామణి అవుతూ చివరకు మల్లమ్మ కుదుదుల వంశస్థురాలుగా అవతారమెత్తి అక్రమంగా మా భూమిని పట్టా చేసుకున్నారని బాధితులు ఆందోళన చెందుతున్నారు.ఈ అక్రమ పట్టాకు సూత్రధారులు ఎవరు.? గతంలో బినామీ వీ.ఆర్.ఏ, మరియు ప్రస్తుత ఆర్.ఐ గా కొనసాగుతున్న వీరిద్దరి కొంటెతనమా..? గ్రామంలో ని తెలిసి తెలియని వ్యక్తులతో మూడు తరాల వంశవృక్షాన్ని తప్పుడు గా నమోదు చెసి,అన్యాయంగా మా భూమిని పట్టా చేసుకున్నారని బాధితులు వాపోతున్నారు.రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టించిన కుదుదుల మల్లమ్మ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని,అక్రమ పట్టాను రద్దు చేయాలని రెవెన్యూ అధికారులను బాధితులు కోరారు.

## అభివృద్ధి చేసినందుకు అక్రమ అరెస్టులా?

### • మాజీ సర్పంచులపై ప్రభుత్వ నిర్బంధం హేయమైన చర్య



**హుస్నాబాద్, మార్చి 30(నినాదం):** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన మాజీ సర్పంచుల (2019-23) పట్ల ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అత్యంత దారుణంగా ఉందని మాజీ సర్పంచుల సంఘం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత హయాంలో అప్పులు తెచ్చి మరీ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తే, నేటికీ బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేయడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని వారు మండిపడ్డారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నా, ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న మాజీ సర్పంచుల బిల్లుల గురించి కనీసం చర్చించకపోవడం సిగ్గుచేటు అని ఆరోపించారు. ఎన్నికలకు ముందు "సర్పంచుల సమస్యలు తీరుస్తాం, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లిస్తాం" అని దొంగ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు తమ సమస్యలను పూర్తిగా విస్మరించడం తెలంగాణ కేబినెట్ మొత్తానికి అవమానకరమని వారు అభివర్ణించారు. రాష్ట్ర సర్పంచుల సంఘం పిలుపు మేరకు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం హైదరాబాద్‌లోని అసెంబ్లీ ముట్టడికి సిద్ధమవుతుండగా, పోలీసులు ముందస్తు అరెస్టులకు పాల్పడడం అత్యంత హేయమైన చర్య అని ధ్వజమెత్తారు. తెల్లవారుజామున మాజీ సర్పంచుల ఇళ్ల ముందుకి పోలీసులు జీపులతో వచ్చి, నేరస్తుల వలె అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము కష్టపడి పూర్తి చేసిన అభివృద్ధి పనులకు ఇప్పుడున్న ప్రజాప్రతినిధులు ప్రారంభోత్సవాలు చేసుకుంటున్నారని, కానీ ఆ పనులకు బిల్లులు అడిగితే మాత్రం అవగాహన లేకుండా అరెస్టులు చేయించడం ఏ రకమైన పాలన అని వారు ప్రశ్నించారు. ఇలాంటి దౌర్జన్యాలతో సాగిస్తున్న పాలన ఎక్కువ కాలం సాగదని, గ్రామాలను అభివృద్ధి చేసిన సర్పంచులకు ప్రభుత్వం ఇస్తున్న గుర్తింపు ఇదా అని నిలదీశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, త్వరలోనే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని మాజీ సర్పంచులు గద్దల రమేష్ బొమ్మగాని రాజేశం హెచ్చరించారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

### కాంగ్రెస్ మైనారిటీ విభాగం డిమాండ్

### అసెంబ్లీలో అనుచిత ప్రవర్తన, వివాదాస్పద వ్యాఖ్యలపై ప్రభుత్వానికి విజ్ఞప్తి

### జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం చైర్మన్ మొహమ్మద్ తాజోద్దిన్



**కరీంనగర్, మార్చి 30(నినాదం):** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తనపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం చైర్మన్ మొహమ్మద్ తాజోద్దిన్ విడుదల చేసిన ప్రకటనలో, అసెంబ్లీ వేదికగా సీనియర్ దళిత నాయకుడు కడియం శ్రీహరిపై ఎమ్మెల్యే అనుచితంగా ప్రవర్తించారని ఆరోపించారు. దాదాపు నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న నాయకుడిపై సభలో అవమానకరంగా ప్రవర్తించడం బాధాకరమని పేర్కొన్నారు. ఇటువంటి ప్రవర్తన ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ఎమ్మెల్యే పదవికి తగదని అభిప్రాయపడ్డారు. గతంలో కూడా కౌశిక్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేసి, వివిధ వర్గాల మనోభావాలను దెబ్బతీశారని ఆరోపించారు. ముఖ్యంగా ఎస్సీ, బీసీ, మైనారిటీ వర్గాలపై దురుసుగా మాట్లాడుతున్నారని విమర్శించారు.ఈ నేపథ్యంలో ఆయనపై కఠిన చర్యలు తీసుకుని, ఎమ్మెల్యే పదవి నుండి తొలగించాలని, అవసరమైతే వైద్యపరమైన పరీక్షలు కూడా నిర్వహించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అలాగే సంబంధిత రాజకీయ పార్టీ నాయకత్వం కూడా ఈ అంశంపై స్పందించాలని కోరారు. హుజురాబాద్ నియోజకవర్గ గౌరవాన్ని కాపాడేందుకు ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ మైనారిటీ విభాగం పిలుపునిచ్చింది.

## కొత్తకొండ, భీమదేవరపల్లిలో చలివేంద్రాలు ప్రారంభం




**భీమదేవరపల్లి మార్చి 30 (నినాదం):** హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండల కేంద్రంలో మరియు ప్రసిద్ధ వీరభద్ర స్వామి ఆలయం ఆవరణలో జే ఎస్ ఆర్ పౌండేషన్ ఆధ్వర్యంలో జే ఎస్ ఆర్ అన్న ఉచిత తాగునీటి కేంద్రాలను సోమవారం రోజున గ్రామస్థులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు,గ్రామస్థులు మాట్లాడుతూ ఒక ఆశయం..ఒక అడుగు సమాజంలో ఎంతోమంది సంపాదిస్తారు,కానీ సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని తిరిగి సమాజానికి ఇచ్చే గుణం కొందరికే ఉంటుంది అని, జే ఎస్ ఆర్ ఆ కోవకే చెందుతారని,కేవలం మాటలతో కాకుండా,చేతలతో సాయం చేయాలనే తపన ఆయనను ఈ సేవా కార్యక్రమం వైపు నడిపించిందని ఈ చలి వేంద్రాల ద్వారా సామాన్య ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీమదేవరపల్లి ఉప సర్పంచ్ ఐలయ్య,ఉప్పల కుమార్, అనిల్,శివ,వినయ్, సాయి,సమ్మయ్య,తిరుపతి, రాజమొగిలి,రజనీకాంత్, సురేష్,శ్యామ్,శివ సాగర్, సతీష్, అజయ్,రమేష్,బన్నీ,రాజేందర్ ,సన్నీ, బన్ని,కర్ణాకర్,తదితరులు పాల్గొన్నారు

## వంగర ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌పై ప్రభుత్వ నిర్లక్ష్యం

### • బీఆర్ఎస్ నాయకులు కండె సుధాకర్ ఆగ్రహం



**భీమదేవరపల్లి, మార్చి 30 (నినాదం):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్వగ్రామమైన వంగరలో ప్రతిష్ఠాత్మకంగా ప్రతిపాదించిన స్పెషల్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌పై ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కండె సుధాకర్ విమర్శించారు. సోమవారం విలేకరులతో మాట్లాడిన ఆయన ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిపై పలు ప్రశ్నలు లేవనెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో సుమారు 242.71 ఎకరాల్లో రూ.47.5 కోట్ల అంచనా వ్యయంతో ఈ యూనిట్ ప్రారంభించబడిందని తెలిపారు. ప్రభుత్వం మారి ఎంతో కాలం గడిచినా, ప్రాజెక్టు పనులు ముందుకు సాగకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. 2025 ప్రారంభంలోనే పర్యావరణ అనుమతులు వచ్చినప్పటికీ, మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. ప్రస్తుతం ప్రాజెక్టు స్థలం పిచ్చిమొక్కలు, చెట్లతో నిండిపోయి అడవిని తలపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వంగర దేవాలయానికి చెందిన సుమారు నాలుగు ఎకరాల భూమి సేకరణకు సంబంధించిన నిధుల విషయంలో పారదర్శకత లేకపోవడం పట్ల కూడా ఆయన అనుమానం వ్యక్తం చేశారు. గతంలో బోర్లు, బావులు, మామిడి తోటలకు పూర్తిస్థాయి నష్టపరిహారం చెల్లించినప్పటికీ, ఇంకా కొంతమంది రైతులు అదే భూముల్లో సాగు కొనసాగించడం వెనుక అధికారుల పాత్ర ఉందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం ముందు పలు డిమాండ్లు ఉంచారు. పీవీ జ్ఞాపకార్థం నిర్మిస్తున్న విజ్ఞాన వేదికతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని కోరారు. స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించి అవసరమైన నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వందలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు గిట్టుబాటు ధర కల్పించే ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పనులు ప్రారంభించకపోతే ప్రజల పక్షాన ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 31 మార్చి 2026


# మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలి

### టియుసిఐ జిల్లా అధ్యక్షులు ప్రసాద్

**అమరచింత, మార్చి 30, (నినాదం):** ఆత్మకూర్ గాంధీ చౌరస్తాలో టి యు సి ఐ మండల కార్యదర్శి ఏసేపు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అధ్యక్షతన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరసనను ఉద్దేశించి టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ మనదేశంలో ఏప్రిల్ ఫస్ట్ నుండి కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను హామలు చేయడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఈ లేబర్ కోడుల అమలుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆ కోడ్లను ఆపాలని రద్దు చేయాలని అట్టి జీవో ప్రతులను దగ్ధం చేయడమే కాకుండా నిరసన కార్యక్రమము ఆత్మకూర్ గాంధీ చౌరస్తాలో చేయడం జరిగింది. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక రైతు హక్కుల ను ఖూనీ చేస్తుందని కార్మిక వర్గ పోరాటాల ఫలితంగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక హక్కుల కు మరణ శాసనాన్ని రాసింది. దేశంలో కార్మిక హక్కులే లేకుండా చేయడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది కార్పొరేట్ కంపెనీల యాజమాన్యాల ప్రయోజనాలే పరమావధిగా వారికి సేవ చేయడమే తన విధి అని వారి పాద సేవలో తరిస్తూ దేశాభినేతగా కొనసాగుతున్నాడు నరేంద్ర మోడీ కేంద్ర కార్మిక సంఘాలు జనవరి 9 2026న సమావేశమై ఫిబ్రవరి 12 2026 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలిపించి నాలుగు లేబర్ కోళ్లను రద్దు చేయాలని డిమాండ్ చేసినప్పటికీ దాని ఆచరణలో ఉంచకుండా మోడీ ప్రభుత్వం అమలు చేయడానికి పూనుకున్నది 2014 నుండి దేశవ్యాప్త సమ్మెళలో కార్మికులు దాదాపు 25 కోట్ల మంది సమ్మెలో పాల్గొన్నారు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని పిలుపునిచ్చారు కార్మిక వర్గానికి రక్షణ భద్రతతో కూడిన జీవితం కావాలని సామాజిక భద్రత కల్పించాలని ఉద్యమాలు చేస్తున్నాయి కేంద్ర ప్రభుత్వం పారిశ్రామిక సంబంధాల కోడ్ వేతన కోడు సామాజిక భద్రత కోడ్ వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కూడును పార్లమెంట్లో ఆమోదింప చేసుకున్నప్పటికీ వాటిని దేశమంతా అమలులోకి తీసుకెళ్లకుండా శాప కింద నీరుల కొన్ని రాష్ట్రాలలో తమ ప్రభుత్వం ఉన్నచోట వీటిని అమలు చేసింది మోడీ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత విచ్చలవిడి చర్యలకు పూనుకున్నది నవంబర్ 21న 2025 లో శ్రీకారం చుట్టింది అకస్మాత్తుగా నిశ్శబ్దంగా నవంబర్ 21న ముద్రించింది డిసెంబర్ 30/25న ఈ కోడ్స్ అమలకు రూల్స్ డ్రాఫ్స్ విడుదల చేసింది ఏప్రిల్ ఒకటి 2026 నుండి అమల్లోకి




వస్తాయని ప్రకటించిన మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు విదేశీ ప్రత్యక్షపెట్టకూడదారులకు భరోసానిచ్చింది సింగిల్ లార్జెస్ట్ పార్టీగా మూడోసారి పార్లమెంటు ఎన్నికల్లో గెలిచాక బీజేపీ ప్రభుత్వం తన నియంతత్వ పాసిస్తూ పాలనకు అంతులేకుండా పోయింది 2025 విద్యుత్ సవరణ బిల్లు ఈ బిల్లు భారత దేశ ప్రజానీకం పై మొత్తం ప్రభావం చూపిస్తుంది ఈ బిల్లు విద్యుత్ ఉత్పత్తి పంపిణీ ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పగిస్తున్నది ప్రజలకు ప్రభుత్వాలు ఇచ్చే కరెంటు సబ్సిడీలు ఉండవు మొత్తము కార్పొరేట్ కంపెనీల ధారాధత్వంలోకి వెళ్లడానికి వాటి దోపిడీకి మోడీ ప్రభుత్వం రెడ్ కార్పొరేట్ పరిచిందని ఆరోపించారు కార్మిక చట్టాల స్థానంలో వచ్చిన లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులకు విభాగం సంఘ నిర్మాణం పైన ఆంక్షలు సమ్మె హక్కును కాల రాసిందని మండిపడ్డారు. ఈ చట్టాల అమలు కేవలం పెద్ద కంపెనీలకే వర్తించే విధంగా ఉన్నాయని,ప్రభుత్వాలు కార్మిక సంక్షేమాని చూడాల్సిన బాధ్యతల నుండి తప్పుకుంటున్నాయి కనీస వేతనాలను అమలు చేయని యజమాన్యాలపై కార్మిక శాఖ అధికారులు చర్య తీసుకోకుండా చేసిందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు ఏజమాన్యాలకు ఈ లేబర్ కోర్సు ఉపయోగంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వ ప్రజారేక విధాన విధానాలపై హక్కులను సాధించేవరకు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఇస్మాయిల్ గఫూర్ మైను గోవర్ధన్ రేణుక సతీష్ వెంకటన్న తో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# మరిపెడలో గర్భాశయ క్యాన్సర్ నివారణ టీకా కార్యక్రమం ప్రారంభం

### ప్రాథమిక వైద్యాధికారి గుగులోత్ రవి



**డోర్నకల్ /మరిపెడ, మార్చి 30(నినాదం)** మహిళల్లో ప్రాణాంతకంగా మారుతున్న గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను అరికట్టే లక్ష్యంతో మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి)లో హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వి) టీకా కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ప్రారంభించి, మండలంలోని 13 నుంచి 15 ఏళ్ల లోపు బాలికలందరూ ఈ ఉచిత టీకా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వేల రూపాయలు ఖర్చయ్యే ఈ టీకాను ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నదని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ వ్యాక్సిన్ భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ రాకుండా సుమారు 90 శాతం వరకు రక్షణ కల్పిస్తుందని పేర్కొన్నారు. మండలంలోని తల్లిదండ్రులు తమ ఆడపిల్లలకు తప్పనిసరిగా ఈ టీకా వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ పూజిత, పీహెచ్ఎన్ఓ మంగమ్మ, హెల్త్ సూపర్వైజర్లు ఆచార్యులు, లక్ష్మీకుమారి, ఏఎన్ఎంలు సరళ, శ్రీదేవి, స్టాఫ్ నర్స్ పద్మ తదితర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# యుద్ధానికి వ్యతిరేకంగా 4న శాంతి ర్యాలీ



**మిర్యాలగూడ మార్చి 30 (నినాదం) :** అమెరికా,ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ పై చేస్తున్న అధర్మా యుద్ధాన్ని ఖండిస్తూ ఏప్రిల్ 4న మిర్యాలగూడలో ప్రజాస్వామిక వాదుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ప్రజా సంఘాల నాయకులు రామయ్య సత్యనారాయణరావు, ఖాజా హమీదుద్దీన్ లు తెలిపారు. మంగళవారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ర్యాలీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా పాల్పడుతున్న అధర్మయుద్ధంతో లక్షలాదిమంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని అనేక ఇబ్బందులు గురవుతున్నారని చెప్పారు. యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభంతోపాటు, ప్రాణ నష్టం, చమురు నిల్వల కొరత ఏర్పడుతుందని చెప్పారు. అమెరికా పాల్పడుతున్న అధర్మ యుద్ధాన్ని వెంటనే నివారించాలని, ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని ప్రపంచ శాంతి నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సామాజిక వాదులు, నారాయణరెడ్డి,కస్తూరి ప్రభాకర్,మాలో తు దశరథ్ నాయక్,ఖాదర్ ,షరీఫ్,బాలస్వామి, కిరణ్మయి, చేగుండి మురళి యాదవ్ మహేష్, జానీ,ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# కాలువ నీళ్లిచ్చి పంటలు కాపాడాలని రైతుల వినతి



**కమలాపూర్ మార్చి 30 (నినాదం) :** కాకతీయ కాలువ నీళ్లు పంటలకు మరో 20 రోజులు పంపిణీ చేసి పంటలను కాపాడాలని మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు కోరుతున్నారు. సోమవారం నీటిపారుదల శాఖ హుజురాబాద్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు మండలంలోని కానిపర్తి ,కమలాపూర్, గూడూర్, శంభునిపల్లి, దేశరాజుపల్లి, వంగపల్లి, నేరెళ్ల, లక్ష్మీపూర్, పెరిక పల్లె, గ్రామాలకు చెందిన పలువురు రైతులు పంటలకు మరో 20 రోజుల కాలువ నీళు అందించాలని వినతిపత్రం అందచేసినట్లు రైతులు తెలిపారు. కాకతీయ కాలువ డి బి ఎం 20 ద్వారా జనవరి ఒకటో తారీకు నుండి మార్చి 26వ తారీకు వరకు కాలువ నీరు వారబంది పద్ధతిలో అందించారని, కానీ 80 రోజులలో ఏ పంట కూడా చేతికి రాదన్నారు. కాలువ నీటి మీదనే ఆధారపడి మొక్కజొన్న ,వరి, వేసుకున్నామన్నారు. కాలువ నీళ్లు బంద్ కావడంతో పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. ఏప్రిల్ 15 వరకు కాలువ నీటిని వారబంధి పద్ధతిలో సరఫరా చేసి పంటలను కాపాడాలని హుజురాబాద్ నీటి పారుదల శాఖ అధికారులను కలిసి వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక కుమారస్వామి, నరిగే రవి,బిరప్ప, వెంకటేష్,సాంబయ్య,రమేష్, స్వామి,రాము, రవి, రాజ్ కుమార్,పలువురు రైతులు పాల్గొన్నారు

# డబ్బాలను తొలగించొద్దని మంత్రిని ఆశ్రయించిన బాధితులు



**అమరచింత, మార్చి 30, (నినాదం):** ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ నుండి మార్కెట్ యాడ్ వరకు ఉన్న రేకుల షాపులను తీసివేయాలని గత వారం రోజులుగా ఆత్మకూరు మున్సిపల్ పాలకవర్గం ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ ఆక్రమిత డబ్బాలను తొలగించాలని చిరు వ్యాపారస్తులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ స్థలంలో రోడ్డు విస్తరణ పనులు చేపడతామని ఆర్ అండ్ బి స్థలంలో నిర్మించుకున్న రేకుల డబ్బాలను తీసివేయాలని డబ్బా యజమానులకు నోటీసులు జారీ చేశారు. తమకు జీవనాధారమైన డబ్బాలు తొలగించొద్దని సోమవారం మంత్రి క్వార్టర్స్ లో డబ్బా ఓనర్లు కలిసి డబ్బాలను తీసుకొనుటకు కొంత సమయంతో పాటు మా బతుకుతెరువుపై మరో మార్గం చూపించి మా డబ్బాలను తీసివేయాలని మంత్రి వాకిటి శ్రీహరిని కోరారు. అందుకు మంత్రి వాకిటి శ్రీహరి సానుకూలంగా స్పందించి కొంత సమయం ఇచ్చే విధంగా ఆల్టర్నేట్ స్థలాన్ని కూడా చూపించేటట్టు మున్సిపల్ కమిషనర్, పాలకవర్గానికి ఆదేశిస్తానని మంత్రి అభయమిచ్చినట్లు బాధితులు తెలిపారు . రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం అయిన వెంటనే మేమే స్వచ్ఛందంగా షాపులను తీసివేసి అభివృద్ధి పనులకు సహకరిస్తామని మంత్రితో డబ్బా యజమానులు అన్నారు. మంత్రిని కలిసిన వారిలో రాజు షరీఫ్ వేణు గోపాల్ రవీందర్ తోపాటు పలువురు బాధితులు ఉన్నారు.

# మూలమల్లలో ఉత్సాహంగా చేతిరాళ్ల పోటీలు

### పోటీలను ప్రారంభించిన వనపర్తి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్పర్సన్ పద్మజా రెడ్డి





**అమరచింత, మార్చి 30, (నినాదం):** ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలో దేశాయి సరళాదేవి 25వ వర్ధంతి సందర్భంగా సోమవారం సరళ దేవి లక్ష్మారెడ్డి క్రీడా ప్రాంగణంలో చేతిరాళ్ల పోటీలను వనపర్తి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్పర్సన్ పద్మజా రెడ్డి ప్రారంభించారు . ఈ పోటీలో 50 మంది పాల్గొన్నారు. మొదటి విజేతగా నాగన్ దొడ్డి గ్రామానికి చెందిన వ్యక్తి ప్రతాప్ 120 కేజీల సందెపు రాళ్ళు ఎత్తి విజేతగా నిలిచారు. ఇప్పన్ దొడ్డికి చెందిన వెంకటేష్ రెండో విజేతగా నిలిచారు. కొత్తదొడ్డి గ్రామానికి చెందిన ప్రకాష్ మూడో విజేతగా నిలిచారు. మొదటి విజేతకు పదివేల రూపాయలను అల్వాల వెంకట్ రామ్ రెడ్డి జ్ఞాపకార్థంతో వారి కుమారులు అల్వాల ఆనంద్ రెడ్డి అందజేశారు. రెండవ విజేతకు 8000 రూపాయలు గ్రామ ఉపసర్పంచ్ ఉదుట్ల అశోక్ అందజేశారు. మూడో విజేత కు 6000 రూపాయలు గ్రామ పెద్ద గ్రామ పెద్దలు ఆనంద్ గౌడ్ బ్రదర్స్ దాతలుగా నిలిచారు. విజేతలకు వనపర్తి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్ పర్సన్ దేశాయి పద్మజా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రంగారెడ్డి ఉప సర్పంచ్ అశోక్ మాజీ ఎంపీటీసీ భీమన్న వేణుగోపాల్ రెడ్డి ఆనంద్ గౌడ్ నరసింహులు ముదిరాజ్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# భట్టి విక్రమార్క వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి



**మంచిర్యాల, మార్చి 30(నినాదం):** మెడికల్ ఇన్ వాలిడేషన్ ప్రక్రియపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, కార్మికులకు క్షమాపణ చెప్పాలని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జిఎం కార్యాలయం ముందు ధర్నా చేసి జిఎం శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సాక్షాత్తు మండలిలో నాడు 2014 నుంచి 24 వరకు కారుణ్య నియామకాల ద్వారా 13191 మందికి ఉద్యోగాలు కల్పించడంలో జరిగిన మెడికల్ బోర్డులలో అవకతవకలు జరిగాయని ప్రభుత్వం ఏసీబీ ద్వారా దర్యాప్తు జరుపుతుందని తెలుపడాన్ని కార్మిక వర్గాన్ని పూర్తిగా విస్మవానికి గురిచేసి వారి యొక్క మనోభావాలను దెబ్బ తీయటం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ , సింగరేణిలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు ఎన్నికల సమయంలో నెలకు 3 మెడికల్ బోర్డు నిర్వహిస్తామని 100 శాతం మెడికల్ అన్ఫిట్ చేపిస్తామని మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చినాక కార్మిక వర్గాన్ని వంచించి మోసం చేశారని పేర్కొన్నారు. ఇట్టి చర్యను పూర్తిగా వ్యతిరేకిస్తూ కార్మిక వ్యతిరేక చర్యలు చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మరియు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు మరియు యాజమాన్యానికి వ్యతిరేకంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర నాయకత్వం సింగరేణి కార్మికుల పక్షాన దశల వారీగా పోరాటాలు చేస్తామన్నారు. గత సంవత్సర కాలంగా మెడికల్ బోర్డు కోసం ఎదురుచూస్తున్న 2000కు పైగా కార్మికులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమా నికి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు నడిపల్లి విజిత్ రావు , నస్పూర్ పట్టణ అధ్యక్షులు అక్కురి సుబ్బయ్య, కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్, నాయకులు వంగ తిరుపతి, పాల్గొన్నారు.

# పౌర హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు



**నూతనకల్,మార్చి 30 (నినాదం):** సమాజంలోని ప్రతి ఒక్కరూ పౌర హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ నాగరాజు అన్నారు. మండల పరిధిలో యడవెల్లి గ్రామంలో సోమవారం పౌర హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పౌర హక్కుల పై ప్రజలకు పోలీస్,రెవెన్యూ అధికారులు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ పౌరుల హక్కులకు భంగం కలిగించడం చట్టరీత్యా నేరమని,ప్రతి ఒక్కరూ ఇతరుల హక్కులకు భంగం కలిగించకుండా వారి రోజువారి పనులను చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ,రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# 2వ వార్డులో పారిశుద్ధ్య పనులు చేపట్టిన మున్సిపల్ అధికారులు



**అమరచింత, మార్చి 30, (నినాదం):** ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా సోమవారం ఆత్మకూరు మున్సిపాలిటీ లోని 2వ వార్డ్ లో డ్రైన్స్ డిషిల్ టింగ్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి, పిచ్చిమొక్కలు తొలగించడం వంటి కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్పర్సన్ జీ నాగమణి, వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాస్ మున్సిపల్ కమీషనర్ సి. శశిధర్ మాట్లాడుతూ కాలనీ ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకొని వ్యాధులకు దూరంగా ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# రాజీమార్గంలో కేసులు పరిష్కారం చేసుకోవాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** నైతిక విలువలు పాటించి రాజీమార్గంలో సాగాలని వివాదాలకు తావులేని జీవితాలను గడపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ సిహెచ్ రమేష్ బాబు తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతు సోదరా భావంతో కలిసి మెలిసి జీవించినప్పుడు వివాదాలు తలెత్తవని, ప్రశాంతమైన జీవితాన్ని గడపవచ్చని అన్నారు. పంతాలకు పోయి కేసుల్లో ఇరికి పోలీస్ స్టేషన్లు కోర్టుల చుట్టూ తిరిగితే నష్టమే తప్ప లాభం ఉండదని, మనశ్శాంతిని, డబ్బుని, సమయాన్ని కోల్పోవలసి వస్తుందని అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగే లోక్ అదాలత్ లో కేసుల్లోని ఇరువర్గాల వారి అంగీకారంతో కేసులను కొట్టివేయడం జరుగుతుందని అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో మూడు బెంచీలను ఏర్పాటు చేయగా నాగులువందల ముప్పై నాలుగు పెండింగ్ కేసులు పరిష్కారమయ్యాయి. రెండువేల నూట ముప్పై ప్రీ లిటిగేషన్ కేసులు కూడా పరిష్కారమయ్యాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏ.నాగరాజ్ , ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ఆర్ దిలీప్ కుమార్ నాయక్ , గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్ ,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, డి.ఎస్.పి సూర్యనారాయణ , సీనియర్ న్యాయవాదులు వలబోజు శ్రీనివాస చారి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ పుప్పాల శ్రీనివాస్, కంప అక్షయ, సీఐ నరేష్ కుమార్, సీఐ పెద్దన కుమార్, ఎస్సై సుధాకర్, బెంచ్ మెంబర్లు మొహమ్మద్ లతీఫ్, కనపర్తి కవిత, ఎల్. విష్ణు, సయ్యద్ అబ్దుల్ కలాం, కే. చిరంజీవి, ఎస్.కె. మొయినుద్దీన్, ఇతర న్యాయవాదులు, కాక్షిదారులు, కోర్టు సిబ్బంది, పోలీసు అధికారులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ ప్రతినిధి మార్చి 30( నినాదం) :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కల్పించే ఉద్దేశంతో “అరైవ్ అలైవ్” కార్యక్రమం భాగంగాసోమవారం నల్లగొండ పట్టణ కేంద్రంలో రోడ్డు ప్రమాదాల నివారణ మరియు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం, ట్రాఫిక్ నియమాలను పట్టించుకోకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రతి వాహనదారు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన బాధ్యత కలిగి ఉన్నారని స్పష్టం చేశారు. హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యతను ప్రజలకు



వివరించేందుకు పోలీస్ కళాబృందం మరియు చిన్నారుల నృత్యం ద్వారా ప్రత్యేక అవగాహన ప్రదర్శన నిర్వహించారు. యమధర్మరాజు వేషధారణలో కళాకారులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ, హెల్మెట్ ధరించక పోవడం వల్ల ప్రమాదాల సమయంలో ప్రాణనష్టం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలియజేశారు. వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సందేశాన్ని ప్రజలకు చేరవేశారు. ఈ ప్రదర్శనకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అదేవిధంగా, వాహనదారులు తమ వాహన పత్రాలు సక్రమంగా కలిగి ఉండాలని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. రాబోయే రోజుల్లో పాఠశాలలు, కళాశాలలు మరియు గ్రామీణ ప్రాంతాల్లో కూడా రోడ్డు భద్రతపై మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి, ఎస్‌బి సిఐ రాము, వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ మహాలక్ష్మయ్య, ఉమెన్ పోలీస్ స్టేషన్ సిఐ కరుణాకర్, ఎస్సైలు, పోలీస్ కళాబృందం సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు మరియు ఇతర వాహనదారులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం
31 మార్చి
2026

# ఆసిఫాబాద్‌లో 4ఏళ్ల నాటి హత్య కేసు ఛేదన

**ఎస్పీ నితిక పంత్ ప్రత్యేక దృష్టితో పురోగతి - నిందితుల అరెస్టు**

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 30(నినాదం) ః** ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న హత్య కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ ప్రత్యేక శ్రద్ధతో కేసును పునః పరిశీలించి, ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఈ విజయాన్ని సాధించారు. ఎస్పీ బాధ్యతలు స్వీకరించిన కొద్దికాలంలోనే దీర్ఘకాలికంగా నిలిచిపోయిన ఈ కేసుపై దృష్టి సారించారు. ఆమె పర్యవేక్షణలో ప్రత్యేక పోలీస్ బృందం ఏర్పాటు చేసి, సాంకేతిక ఆధారాలతో కేసు విచారణను వేగవంతం



చేశారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. 2022లో పెంచికల్పేట్ మండలానికి చెందిన సాగర్ అనే వ్యక్తి ఆసిఫాబాద్ నుంచి గుండి గ్రామానికి వెళ్లే మార్గంలో మృతదేహంగా కనిపించాడు. మొదట అనుమానాస్పద మృతిగా నమోదు చేసిన కేసును తరువాత హత్యగా నిర్ధారించారు. నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ కేసును తాజాగా పోలీసులు ఛేదించారు. ప్రధాన నిందితురాలు మల్లేశ్వరి తన కుమార్తెతో బాధితుడు మాట్లాడుతున్నాడనే అనుమానం, వ్యక్తిగత విభేదాల కారణంగా ఇతరులతో కలిసి పథకం రచించి హత్యకు పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితులు బాధితుడు సాగర్‌ను కాగజ్‌నగర్‌కు రమ్మని పిలిచి, ఆటోలో ఆసిఫాబాద్ మండలం గుండి గ్రామ శివారుకు తీసుకెళ్లారు. అక్కడ పంట పొలాల వద్ద దాడి చేసి గొంతు నులిమి హత్య చేసి పరారయ్యారు.

నిందితుల వివరాలు,
కొండూరి మల్లేశ్వరి (41), కుక్, తాళ్లపేట్ గ్రామం,
ఎన్నం అశోక్ (36), ప్రైవేట్ ఉద్యోగి -- ప్రస్తుతం పరారీలో ఉన్నాడు.
చెన్నూరి స్వామి అలియాస్ తిరుపతి (27), ఆటో డ్రైవర్.

సాంకేతిక ఆధారాలు, విచారణ ద్వారా నిందితులను గుర్తించిన పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకొని, న్యాయస్థానంలో హాజరు పరచి రిమాండ్‌కు పంపించారు. పరారీలో ఉన్న అశోక్ కోసం గాలింపు కొనసాగుతోంది.
కేసు ఛేదనలో కృషి చేసిన టౌన్ సీఐ బాలాజీ వరప్రసాద్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రవీందర్, కౌటాల సీఐ సంతోష్ కుమార్, కానిస్టేబుల్ మహేష్‌లను ఎస్పీ నితిక పంత్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులు దుర్మార్గపు చర్య

**సిఐటియు నిర్మల్ జిల్లా కమిటీ ఆగ్రహం**
**శాంతియుత నిరసనను అణచివేయడం ప్రజాస్వామ్య విరుద్ధం :**
**రూ. 18,000 కనీస వేతనం హామీని అమలు చేయాలని డిమాండ్:**



**నిర్మల్ ప్రతినిధి, మార్చి30(నినాదం) :** రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఆశా వర్కర్లు చేపట్టదలచిన హైవే దిగ్బంధన కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడాన్ని సీఐటీయూ నిర్మల్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. సోమవారం ఉదయం నుంచే జిల్లావ్యాప్తంగా మండల కేంద్రాల్లో ఆశా వర్కర్లను, యూనియన్ నాయకులను పోలీసులు అక్రమంగా నిర్బంధించడంపై నాయకులు మండిపడ్డారు. ప్రజా పాలనలో అణచివేత సరికాదు: బొమ్మెన సురేష్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ మాట్లాడుతూ.. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, కార్మికుల హక్కుల కోసం చేసే నిరసనలను అణచివేయడం నిరంకుశత్వానికి నిదర్శనమని విమర్శించారు. గత ప్రభుత్వాల తరహాలోనే కార్మికులను నిర్బంధించడం సరికాదని హితవు పలికారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు నెలకు రూ. 18,000 కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరసన తెలిపే హక్కును కాలరాస్తే గత పాలకులకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని ఆయన హెచ్చరించారు. మహిళల పట్ల ప్రభుత్వ వైఖరిపై విమర్శలు: పి. గంగామణి సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు పి. గంగామణి మాట్లాడుతూ.. శాంతియుతంగా సమస్యలను చెప్పుకుందామనుకున్న ఆశా వర్కర్లను ఇళ్లకు వెళ్లి హౌస్ అరెస్ట్ చేయడం, రాత్రి వేళల్లో పోలీస్ స్టేషన్లకు తరలించడం సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి సేవలు అందించిన ఆశాల పట్ల ప్రభుత్వం కనికరం లేకుండా వ్యవహరిస్తోందని ఆరోపించారు.

**ఉద్యమం ఉధృతం చేస్తాం: బి. సుజాత**

ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి. సుజాతను, పలువురు కార్యకర్తలను సీఐటీయూ కార్యాలయం నుంచి పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి తరలించడాన్ని నాయకులు తప్పుబట్టారు. వెంటనే అరెస్టయిన వారందరినీ విడుదల చేయాలని, ఆశాలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా పలువురు ఆశా వర్కర్లు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**టీవీఎఇజెఎసి**

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 30(నినాదం) :** విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిసన్, ఆన్‌మెన్, పీస్ రేట్, స్పాట్ బిల్లర్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీవీఎఇజెఎసి) డిమాండ్ చేసింది. సమస్యలు పరిష్కరించకపోతే తమ హక్కుల సాధన కోసం పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించింది. దశలవారీ ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఆసిఫాబాద్ డివిజన్ కార్యాలయం ముందు టీవీఎఇజెఎసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ ఆత్రం మారుతి, కన్వీనర్ షేక్ నసీరుద్దీన్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ఆర్టిసన్ కార్మికులకు ఏపీఎస్ఈబీ



సర్వీస్ రూల్స్ అమలు చేసి, విద్యార్హతల ఆధారంగా కన్వర్షన్ చేయాలని, ఆన్‌మెన్ కార్మికులను ఆర్టిసన్‌లుగా గుర్తించాలని కోరారు. పీస్ రేట్ కార్మికులకు జీవో నెం.11 ప్రకారం కనీస వేతనాలు అమలు చేసి, 2026 వేతన సవరణను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను నెరవేర్చకపోతే ఏప్రిల్ 8 నుండి నిరవధిక సమ్మెకు దిగుతామని ప్రభుత్వం, యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్ నాయకులు బుచ్చిబాబు, లక్ష్మణ్, అశోక్, సతీష్, మలేష్, శిరీష, ప్రేమ్ సాగర్, రమేష్, రాజ్‌కుమార్, రవి, పవన్‌కుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని పలు మండలాల విద్యుత్ కార్మికులు హాజరయ్యారు.

**యూనియన్‌ల సంపూర్ణ మద్దతు**

టీవీఎఇజెఎసి ఆధ్వర్యంలో జరుగుతున్న కార్మికుల న్యాయమైన పోరాటానికి తమ యూనియన్‌ల నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని వివిధ సంఘాల నాయకులు తెలిపారు. సోమవారం డీఈ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాకు మద్దతు తెలుపుతూ వారు మాట్లాడుతూ హక్కులు సాధించే వరకు శాంతియుతంగా నిరసనలు కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆత్రం సన్మాన్ రావు, అలాం, కుమారస్వామి, మహేందర్, రాజ్‌కుమార్, వివేక్, చిరంజీవి, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

# మన ఇసుక వాహనం ద్వారా పారదర్శకంగా ఇసుక సరఫరా

**కలెక్టర్ కె. హరిత**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి , మార్చి 30(నినాదం) :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన "మన ఇసుక వాహనం" వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా జిల్లాలో ఇసుకను పారదర్శకంగా సరఫరా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. హరిత తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. వినియోగదారులు "మన ఇసుక వాహనం" యాప్ లేదా అధికారిక వెబ్‌సైట్ ద్వారా నేరుగా ఇసుక బుక్ చేసుకోవచ్చని, దీనివల్ల దళారుల జోక్యం పూర్తిగా నివారించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఇసుక అందుబాటులోకి వస్తుందని చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రవాణా సౌకర్యం కూడా కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో ఇసుక అవసరాల కోసం ప్రజలు కేవలం అధికారిక వెబ్‌సైట్ స్త్రఎఅజ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ లేదా "మన ఇసుక వాహనం" యాప్ ద్వారానే బుకింగ్ చేసుకోవాలని సూచించారు. ట్రాక్టర్‌కు రూ.775 చెల్లించి ఆన్‌లైన్‌లో ఇసుక పొందవచ్చని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి జిల్లాలో కొత్త ఇసుక విధానం పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మైనింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి భారీ జరిమానాలు విధించడమే కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలకు అందరూ సహకరించాలి





**అదనపు జిల్లా కలెక్టర్ లక్ష్మీనారాయణ**

**గద్వాల ప్రతినిధి మార్చి 30 (నినాదం) :** మహనీయులు డాక్టర్.బిఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అందరు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ కోరారు. ఏప్రిల్ 5వ తేదీన బాబు జగ్జీవన్ రామ్,14వ తేదీన బీ.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కుల సంఘాలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను స్మరించేందుకు ప్రతి ఏడాది జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహనీయులు అందరివారని పేర్కొన్నారు.ఈ రెండు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు వివిధ సంఘాల నాయకుల అభిప్రాయాలను పరిగణలో తీసుకొని విజయవంతం చేసేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందువల్ల సంఘాల ప్రతినిధులు సమన్వయంతో ఉత్సవాల విజయవంతానికి పూర్తి సహకారం అందించాలని కోరారు.ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలకు ఘనమైన ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలని సూచించారు.ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రంగం తరపున అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. వివిధ సంఘాల ప్రతినిధులు పలు అంశాలను అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చదువుతూనే ఉజ్వల భవిష్యత్తు..

**ఘనంగా శ్రీవాణి, పిజి కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు...**

**కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక**



**సుల్తానాబాద్, మార్చి 30(నినాదం):** చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని శ్రీ వాణి కళాశాల అధినేతలు రేకులపల్లి సుష్మ శ శాంకలు స్పష్టం చేశారు. సోమవారంసుల్తానాబాద్ మండలం నర్సయ్య పల్లి లోని విజయ ఏసి ఫంక్ష న్ హాల్ (ఫోటో ఫామ్) శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరస్పాం డెంట్ రేకులపల్లి శశాం క హాజరై మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో పాటు అన్ని రకాల స్కిల్స్ పెంపొందించడానికి అ నేక కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. డిగ్రీ విద్యార్థులకు చదువుతో పాటు స్కిల్స్ కూడా ముఖ్యం , తద్వారా ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం మెండుగా ఉంటాయని చెప్పారు. కళా శాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ మాట్లాడుతూ, క ళాశాలలో ఎక్కువ మంది విద్యార్థినిలు చదువు తున్నారు కాబట్టి ఆ విద్యార్థినులు తమ కలలు సాకారం చేసుకోవడానికి తగినట్లు పట్టుదలతో కృషి చేయాలని కోరారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ మాట్లాడుతూ, క ళాశాల విద్యార్థులు సాధించిన మార్కులు, ఈ విద్యా సంవత్సరం కళాశాలలో నిర్వహించిన కా ర్యక్రమాల వివరాలను సమర్పించారు. ఈ సంద ర్భంగా వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు బహు మతులు ప్రధానం చేశారు. విద్యార్థుల సాంస్కృ తిక కార్యక్రమాలు అంబరాన్ని అంటాయి. ఈ కా ర్యక్రమంలో ప్రిన్సిపల్ బండారి కమలాకర్ , బాల సాని శ్రీనివాస్ గౌడ్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల గృహ కల సాకారం... రామగుండంలో ఇందిరమ్మ ఇల్లు పనులకు శ్రీకారం!

**ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ప్రత్యేక చొరవతో లబ్ధిదారుడికి ఇంటి నిర్మాణ ప్రారంభం**

**కాంగ్రెస్ నాయకుల సమక్షంలో ఘనంగా భూమి పూజ కార్యక్రమం**





గోదావరిఖని మార్చి 30 (నినాదం): రామగుండం పట్టణంలో పేదల సొంత ఇంటి కలను నెరవేర్చే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇళ్ల పథకం మరో అడుగు ముందుకు వేసింది. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు ముందు దరఖాస్తు చేసుకున్న అర్హులలో 28వ డివిజన్‌కు చెందిన శివరాత్రి ఎల్లయ్యకు రూ.5 లక్షల లోన్ మంజూరై, ఆయన ఇంటి నిర్మాణానికి ఈరోజు శ్రీకారం చుట్టారు. హనుమాన్ టెంపుల్ ఎదురుగా ఉన్న కాలనీలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు మున్సిపల్ హౌసింగ్ ఏఈ భువన, కార్పొరేటర్ దారంగుల కుమార్, వార్డు ఆఫీసర్ చిలుముల ఐలయ్య, కాలనీ పెద్దలు పాల్గొన్నారు. రామగుండం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్ కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు."అర్హులందరికీ ఇళ్లు" - కాంగ్రెస్ హామీ ఈ సందర్భంగా ఈదునూరి హరిప్రసాద్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ప్రత్యేక కృషితో రామగుండంలో అర్హులైన నిరుపేదలకు అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతున్నాయని తెలిపారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని త్వరితగతిన ఇళ్లు నిర్మించుకుని సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. లబ్ధిదారుడికి శుభాకాంక్షలు వెల్లువ ఇంటి నిర్మాణం ప్రారంభించిన శివరాత్రి ఎల్లయ్య కుటుంబానికి ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, మనాలి ఠాకూర్ దంపతుల తరపున, అలాగే రామగుండం పట్టణ కాంగ్రెస్ పార్టీ తరపున హరిప్రసాద్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాదుల శివ, అగ్గు అజయ్, పాకాల నాగరాజు, గోగుల సమ్మయ్య, ఎండి ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**కలెక్టర్ హరిత**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి,మార్చి 30(నినాదం) :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎదిగి జిల్లా పేరును నిలబెట్టాలని జిల్లా కలెక్టర్ హరిత పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలలో నిర్వహించిన అశ్విత జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల బహుమతి ప్రదానోత్సవంలో ఆమె పాల్గొన్నారు. జిల్లా యువజన క్రీడల అధికారి అష్పాక్ అహ్మద్‌తో కలిసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో ప్రతిభావంతులైన క్రీడాకారులు కొదవలేదని పేర్కొన్నారు. వారికి సరైన శిక్షణ అందిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించే సామర్థ్యం ఉందన్నారు. ముఖ్యంగా గిరిజన క్రీడాకారులు చురుకుదనంతో ముందంజలో ఉంటారని, వారికి శిక్షకులు మెరుగైన శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ ఏడాది హైదరాబాద్‌లోని హాకింపేట్ క్రీడా పాఠశాలలో జిల్లా నుంచి ఎక్కువ మంది విద్యార్థులు ప్రవేశాలు పొందేలా కృషి చేయాలని ఆమె అన్నారు. అనంతరం విజేతలకు మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో గిరిజన క్రీడల అధికారి మడావి శేఖు, పిజికల్ డైరెక్టర్లు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కాగజ్‌నగర్‌లో ఆన్‌లైన్ మట్కా నిర్వాహకుడి అరెస్ట్ 3 లక్షల నగదు కారు స్వాధీనం

**కాగజ్‌నగర్, మార్చి 30(నినాదం) :** అమాయక ప్రజలను ఆన్‌లైన్ మట్కా పేరుతో మోసం చేస్తున్న ఒక వ్యక్తిని కాగజ్‌నగర్ టౌన్ పోలీసులు సోమవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడి నుండి భారీగా నగదుతో పాటు కారు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు పోలీసుల కథనం ప్రకారం సోమవారం మధ్యాహ్నం కాగజ్‌నగర్ పట్టణంలోని ఎన్‌టీఆర్ చౌక్ వద్ద ఆన్‌లైన్ మట్కా నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో నిందితుడు పట్టుబడగా, హెడ్ కానిస్టేబుల్ ఎం. సత్యనారాయణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు అరెస్ట్ అయిన వ్యక్తిని రెబ్బెన మండలం వంకులం గ్రామానికి చెందిన



చౌదరి మహేష్ గా గుర్తించారు. వృత్తిరీత్యా డ్రైవర్ అయిన మహేష్, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశతో ఆన్‌లైన్ యాప్స్ ఈమెయిల్ ఐడీలను ఉపయోగించి ఈ మోసాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది నిందితుడి వద్ద నుండి నగద మూడు లక్షల ఐదు వేల రూపాయలు స్విఫ్ట్ డిజైర్ కారు రెండు మొబైల్ ఫోన్లు వివిధ బ్యాంకులకు చెందిన 15 ఏటీఎం కార్డులు స్వాధీనం చేసుకున్నామని అన్నారు ఈ కేసును ఎస్ఐ కె. రాజు దర్యాప్తు చేస్తున్నట్టుఈ సందర్భంగా కాగజ్‌నగర్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రేమ్ కుమార్ తెలిపారు ప్రజలు ఇలాంటి ఆన్‌లైన్ జూదాలకు, మోసపూరిత యాప్‌లకు దూరంగా ఉండాలని సూచించారు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు